మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
సోమవారం
31-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 206
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, సోమవారం, తిథి : త్రయోదశి ఉ.07.26 వరకు, నక్షత్రం: పూర్వాషాఢ, సా :06.58 వరకు, వర్జ్యం: ఉ.02.00-03.24 వరకు, దుర్ముహూర్తం: మ.03.21-04.12 వరకు, రాహుకాలం: ఉ.07.34-09.10 వరకు

కశ్మీర్ లోయలోకి తేజస్ యుద్ధ విమానాలు

ఫైటర్ పైలట్లకు మరింత మెరుగైన అభ్యాసాలు
విస్తృతంగా ఈ విమానాలను నడపనున్నారు
రక్షణ శాఖ అధికారులు వెల్లడి

7



పీఎస్ఎల్వీ సీ-56 విజయవంతం

నింగిలోకి దూసుకెళ్లిన పిఎస్ఎల్వి సీ-56
సింగపూర్ ప్రభుత్వానికి ధన్యవాదాలు : సోమనాథ్
సెప్టెంబర్‌లో మరో పిఎస్ఎల్వి ప్రయోగం : ఇస్రో చైర్మన్

2

శాంతి పునరుద్ధరణే తక్షణ కర్తవ్యం

గవర్నర్‌తో 'ఇండియా' నేతలు భేటీ
21 మంది ఎంపీలు గవర్నర్‌కు మెమోరాండం సమర్పణ
రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా కుప్పకూలిపోయాయి
శాంతి, సామరస్యాన్ని తక్షణం పునరుద్ధరించాలని కోరుతున్నాం
బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రతిపక్ష కూటమి 'ఇండియా'కు చెందిన ఎంపీల బృందం

7



ఆస్పత్రిలో భారీ అగ్నిప్రమాదం

125 మంది పేషంట్ల తరలింపు
పది అంతస్తులున్న ఈ ఆస్పత్రి బేస్‌మెంట్‌లో మంటలు ఎగసి పడి దట్టంగా పొగ కమ్ముకుంది

7

రాష్ట్రపతికి అధికారాల ఐఐఎంల బిల్లు..

7

మంచిమాట

ఒకరి తలరాతను మంచిగా మార్చే శక్తి మనకు లేకపోవచ్చు.. ఒకరు మన వల్ల సంతోషంగా జీవించేలా మార్చే శక్తి మనలోనే ఉంది. అది కేవలం కల్మషం లేని మనస్సుతోనే సాధ్యం..!

శుభోదయం

అమరవీరుల గౌరవార్థం

మేరీ మతి మేరా దేశ్..

ఆకాశవాణి ద్వారా ప్రధాని మోదీ మన్ కీ బాత్

అమెరికా వందకుపైగా కళాఖండాలు భారత్‌కు తిరిగి ఇచ్చింది
కళాఖండాలు ఇచ్చిన అమెరికా ప్రభుత్వానికి ధన్యవాదాలు : ప్రధాని



దేశం నలు మూలల నుంచి 7500 కలశాల్లో మట్టి, మొక్కలు తీసుకెళ్తాం
'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్'కు ప్రతీకగా నిలిచే మట్టి, మొక్కలను కలిపే 'అమృత వాటిక' నిర్మిస్తాం
ప్రధాని మోడీ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 30 (మనం న్యూస్) : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నెలవారీ రేడియో ప్రసంగం మన్ కీ బాత్‌లో ఆదివారం దేశంలోని అమరవీరుల యోధులకు గౌరవం కోసం 'మేరీ మతి మేరా దేశ్' అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. భారత దేశానికి పురాతన కళాఖండాలను తిరిగి ఇచ్చినందుకు అమెరికా ప్రభుత్వానికి మరియు మగ తోడు లేకుండా మహిళలు హజ్‌కు వెళ్లేందుకు అనుమతించినందుకు సౌదీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వారం ఎపిసోడ్‌లో మోదీ కీలక ప్రకటన చేశారు. 'మేరీ మతి మేరా దేశ్' ప్రచారం కింద, మన అమర అమరవీరుల స్మారకార్థం దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించబడుతుందని ప్రధాని మోదీ అన్నారు. 'ఈ దిగ్గజాల జ్ఞాపకార్థం, దేశంలోని లక్షలాది గ్రామ పంచాయతీలలో ప్రత్యేక శాసనాలు కూడా ఏర్పాటు చేయబడతాయి,' అని ఆయన చెప్పారు, దేశవ్యాప్తంగా 'అమృత్ కలష్ యాత్ర' కూడా నిర్వహించబడుతుంది. 'అమృత్ కలాష్ యాత్ర'లో భాగంగా దేశంలోని నలుమూలల నుంచి ఢిల్లీకి 7,500 కలశాల్లో మట్టి, మొక్కలు తీసుకెళ్తామని ప్రధాని మోదీ తెలిపారు. జాతీయ యుద్ధ స్మారకం సమీపంలో 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్'కు ప్రతీకగా నిలిచే మట్టి, మొక్కలను కలిపే 'అమృత వాటిక' నిర్మిస్తామని చెప్పారు. 'నేను గత సంవత్సరం ఎర్రకోట నుండి అమృత్ కాల్ యొక్క తదుపరి 25 సంవత్సరాలు

..మిగతా 2లో

వెజ్-నాన్‌వెజ్ వివాదం

ఐఐటీ బాంబేలో కొత్త వివాదం..
నాన్ వెజిటేరియన్లు వేరే చోట కూర్చోవాలంటూ..
సామాజిక మాధ్యమాల్లో విద్యార్థుల పోస్టులు!

ముంబయి, జూలై 30 : ఐఐటీ బాంబేలో ఆహార అలవాట్లపై వివక్ష చూపుతున్నారనే కొత్త వివాదం తెర మీదకు వచ్చింది. హాస్టల్ క్యాంటీన్‌లో నాన్వెజ్ భుజించే ఓ విద్యార్థిని మరో విద్యార్థి అవమానపరిచారని ఓ స్టుడెంట్ తెలిపాడు. హాస్టల్ క్యాంటీన్ 12లో ఈ ఘటన వెలుగులోకి వచ్చినట్లు చెప్పాడు. క్యాంటీన్‌లో శాఖాహారం తినే వారికి మాత్రమే ఇక్కడ కూర్చోవాలి అంటూ పోస్టర్లు కూడా అంటించినట్లు వెల్లడించాడు. ఆ ప్రదేశాల్లో నాన్ వెజిటేరియన్లు ఖాళీ చేయాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నాడు. హాస్టల్లో తినే ఆహారం ఆధారంగా ఏమైనా విభజన ఉందా? అనే అంశంపై ఆర్టీఐలో సమాధానం కోరినట్లు విద్యార్థులు తెలిపారు. అయితే.. ఈ ప్రశ్నకు ఫుడ్ ఆధారంగా ఎలాంటి వివక్ష లేదని యాజమాన్యం నుంచి

..మిగతా 2లో

సమస్యలు లేని పుంగనూరుగా తీర్చిదిద్దా

జనసంద్రం మధ్య సాగిన రాష్ట్ర అటవీ శాఖ మంత్రి 4వ రోజు పుంగనూరు వార్డు బాట

పుంగనూరు మున్సిపాలిటీలోని 25 వార్డుల్లో వార్డు బాట పూర్తి
గత నాలుగున్నర సంవత్సర కాలంలో ఊహించిన దానికంటే మెరుగ్గా అభివృద్ధి
మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

సోమల, జూలై 30, (మనం న్యూస్) : గత నాలుగున్నర సంవత్సర కాలంలో ఊహించిన దానికంటే పుంగనూరు పట్టణం మెరుగ్గా అభివృద్ధి చెందిందని రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూ గర్భ గనులు శాఖ మంత్రి డా.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం పుంగనూరులోని 3, 4, 5, 6, 11, 12 వార్డుల్లో జన సంద్రం మధ్య ఉత్సాహంగా మంత్రి వార్డు బాట సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా

..మిగతా 2లో

పవన్ అంగడిలో సరుకు..

ప్యాకేజి స్టార్‌ని ఎవరైనా కొనుక్కోవచ్చు

మంత్రి అంబటి రాంబాబు

పవన్ కళ్యాణ్‌పై అంబటి వ్యాఖ్యలు మరోసారి తీవ్ర దుమారం రేపాయి

అమరావతి, జూలై 30 (మనం న్యూస్): పవన్ కళ్యాణ్‌పై మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు మరోసారి తీవ్ర దుమారం రేపాయి. పవన్ కళ్యాణ్‌ని అంగడిలో సరుకు అనడంతో జనసైనికులు సోషల్ మీడియాలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'బ్రో' సినిమాలో శ్యాంబాబు పాత్ర మంత్రి అంబటి రాంబాబుని బాగానే ఇబ్బందికి గురిచేసినట్టుంది. సినిమా విడుదలైన తర్వాత ట్వీట్ చేశారు. ఆ తర్వాత ఏకంగా ప్రెస్ మీట్ పెట్టి మరీ వివరణ ఇచ్చిన మంత్రి రాంబాబు.. తాజాగా పవన్ కల్యాణ్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. పవన్ అంగడి సరుకు అని, ప్యాకేజీ స్టార్‌ని ఎవరైనా ఆయన్ను కొనుక్కోవచ్చని దుయ్యబట్టారు. అంగట్లో సరుకు, అమ్మడు పోవడానికి సిద్ధంగా ఉన్న సినిమా నటుడు. ఎవరు కావాలంటే వారు కొనుక్కోవచ్చు అని పవన్ కళ్యాణ్‌పై తీవ్ర స్థాయిలో మంత్రి అంబటి రాంబాబు విమర్శలు గుప్పించారు. బీజేపీ వాళ్లు కొనుక్కోవచ్చు, టీడీపీ వాళ్లు కొనుక్కోవచ్చు, ఆ మధ్య బీఆర్ఎస్ కూడా బేరం ఆడిందట అని సెటైరికల్ కామెంట్స్ చేశారు. ఆయన్ను కొనుక్కుని, ఆయన భుజాలపై ఎక్కి చంద్రబాబు, లోకేష్ ఎన్నికలకు రావాలనుకుంటున్నారని ఆరోపించారు. ప్రజలారా తస్మాత్ జాగ్రత్త.. అంటూ మంత్రి అంబటి

..మిగతా 2లో

మన్ కీ బాత్‌ను రాజకీయాలకు ముడి పెట్టొద్దు

బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి విజ్ఞప్తి

అమరావతి, జూలై 30 (మనం న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి ష్టాత్మకంగా నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని రాజకీయాలకు ముడి పెట్టొద్దని ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి విజ్ఞప్తి చేశారు. మన్ కీ బాత్‌లో సామాజిక అంశాలు, మంచి పనులు ఉంటాయని తెలిపారు. ఏపీ బీజేపీ ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విజయవాడలో ప్రారంభించింది. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. జమ్ముకశ్మీర్ లాంటి ప్రాంతాల్లో జరుగుతున్న మంచి పనులు తెలిసేలా చేసేదే ఈ మన్ కీ బాత్ అని అన్నారు. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 30కోట్ల చెట్లను నాటడానికి అక్కడి ప్రభుత్వం ముందుకొచ్చిందని మోడీ చెప్పారన్నారు. 2500 సంవత్సరాల పురాతన

..మిగతా 2లో

స్వర్ణముఖి నది ఇసుక రీచ్‌లో విద్యార్థి మృతి

చంద్రగిరి, జూలై 30, (మనం న్యూస్): చంద్రగిరి మండలం రెడ్డివారి పల్లి స్వర్ణముఖి నది ఇసుక రీచ్ గుంతలో ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాలకెళితే ఇలా వున్నాయి. చంద్రగిరి మండలం, రామిరెడ్డిపల్లి సమీపంలోని వెంకట పద్మావతి మెడికల్ కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ రెండవ సంవత్సరం చదువుతున్న కార్తీక్ (19), తన స్నేహితులైన సంతోష్, మహబూబ్ బాషాలతో

..మిగతా 2లో

రిటైర్డ్ ఉద్యోగులకు ఒకటో తేదీకల్లా పింఛన్ ఇవ్వాలి

ఆగస్టు 21, 22న విజయవాడలో 21వ కౌన్సిల్ సమావేశాలు
సమావేశాలకు ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలి
బండి శ్రీనివాసరావు

ఏలూరు, జూలై 30 (మనం న్యూస్): రిటైర్డ్ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీకల్లా పింఛన్ చెల్లించాలని ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు కోరారు. ఏలూరులోని ఏపీఎన్జీవోల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఆగస్టు 21, 22 తేదీల్లో విజయవాడలో జరిగే 21వ కౌన్సిల్ సమావేశాల్లో ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు సరిపోక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి వేతనాలు పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యోగులకు డీఏ, పీఆర్సీ బకాయిలు తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఓపీఎస్ వచ్చే వరకు ఏపీ ఎన్జీవో

..మిగతా 2లో

పీఎస్ఎల్వీ సీ-56 విజయవంతం

శ్రీహరికోట, జూలై 30 (మనం న్యూస్): పీఎస్ఎల్వీ సీ-56 ప్రయోగం విజయవంతమైంది. దీని ద్వారా సింగపూర్‌కు చెందిన డీఎస్-సార్ ప్రధాన ఉపగ్రహంతో పాటు ఆరు చిన్న ఉపగ్రహాలను ఎర్త్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టారు. మొత్తం 420కిలోల బరువుగల 7 ఉపగ్రహాలను పిఎస్ఎల్వీ సీ-56 మోసుకెళ్లింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ఆదివారం ఉదయం 6.31 గంటలకు పిఎస్ఎల్వీ-సి56 వాహకనౌక నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ఏడాది ఇస్రో ప్రయోగించిన వాణిజ్య ఉపగ్రహ ప్రయోగాల్లో ఇది మూడోది కావడం విశేషం. ప్రయోగం విజయవంతమైన అనంతరం ఇస్రో అధిపతి డా.సోమనాథ్ మాట్లాడుతూ ఉపగ్రహాలను కచ్చితమైన కక్ష్యలోకి వాహకనౌక ప్రవేశపెట్టిందని చెప్పారు. ఈ సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. 'పిఎస్ఎల్వీ శ్రేణిలో మరిన్ని ప్రయోగాలు చేపట్టబోతున్నాం. ఆగస్టు లేదా సెప్టెంబర్లో మరో పీఎస్ఎల్వీ ప్రయోగం ఉంటుంది. ఇస్రోపై నమ్మకం ఉంచిన సింగపూర్ ప్రభుత్వానికి ధన్యవాదాలు' అని సోమనాథ్ అన్నారు. ఇది సింగపూర్ ప్రభుత్వంలోని వివిధ ఏజెన్సీలకు ఉపగ్రహ చిత్రాలను తీసి పంపిస్తుంది.ప్రయోగంతో ఇస్రో శాస్త్రవేత్తల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. శాస్త్రవేత్తలను ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ అభినం దించారు.

సెప్టెంబర్‌లో మరో పిఎస్ఎల్వీ ప్రయోగం : ఇస్రో ఛైర్మన్

పిఎస్ఎల్వీ సీ 56 రాకెట్ ప్రయోగం విజయవంతమైందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ చెప్పారు. ఇదే శ్రేణిలో మరిన్ని ప్రయోగాలు చేపడుతున్నామన్నారు. ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో మరో పీఎస్ఎల్వీ ప్రయోగం ఉంటుందని ఆయన తెలిపారు. గగన్‌యాన్, ఎస్ఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ మార్క్ 3 ప్రయోగాలకు సిద్ధమవుతున్నామని చెప్పారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఒకే నెలలో రెండు ప్రయోగాలను విజయవంతంగా చేపట్టింది.

వెజ్-నాన్‌వెజ్ వివాదం

(మొదటిపేజీ తరువాయి)

బదులు సమాధానం కూడా వచ్చిందని పేర్కొన్నాడు. అయినప్పటికీ ఈ విధంగా వివాదం కొనసాగుతోందని తెలిపాడు. ఈ రకమైన వివక్ష తమకు అవమానకరమని కొంత మంది విద్యార్థులు ట్విట్టర్లో పోస్టు చేశారు. అంబేద్కర్ పెరియార్ పూలే స్టడీ సర్కిల్(ఏపీపీఎస్సీ) విద్యార్థులు ఈ అంశంపై స్పందించారు. ఆహారం ఆధారంగా ఎలాంటి విభజన లేదని ఆర్టీఐలో సమాధానం వచ్చినప్పటికీ కొందరు ఈ రకమైన వివక్షను కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 'విజిటేరియన్స్ ఓన్లీ' అనే పోస్టర్లని క్యాంటీన్ గోడలకు అంటించారని తెలిపారు. తాము ఉన్నత వర్గాలమని చూటుకోవడానికే కొందరు ఈ రకమైన వివక్ష చూపుతున్నారని విద్యార్థులు చెప్పారు. అట్టడుగు వర్గాల విద్యార్థులను అవమానపరచడమేనని అన్నారు. ఈ అంశంపై ఐఐటీ డైరక్టర్ నుంచి గానీ అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. నాన్ వెజిటేరియన్ విద్యార్థులు ప్రత్యేక ప్లేట్లను ఉపయోగించాలనే ఘటనలు 2018లోనూ జరిగినట్లు చెప్పారు.

అద్దంకి దద్దరిల్లింది

- టీడీపీను గెలిపిస్తే.. అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలుపుతాం: లోకేశ్

అద్దంకి, జూలై 30 (మనం న్యూస్): తెలుగు దేశానికి పట్టం కడితే అద్దంకిని తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా అద్దంకి బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేశ్ ప్రసంగించారు. ప్రజా సమస్యలను పట్టించుకోని ముఖ్యమంత్రి జగన్.. తనపై బీసీ నాయకులతో మాటలదాడి చేయిస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు ఎవరు న్యాయం చేశారో చర్చించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. టీడీపీ నేతలు గొట్టిపాటి రవికుమార్, ప్రత్తిపాటి పుల్లారావు, దామచర్ల జనార్దన్, జీవీ ఆంజనేయులు, శ్రీరాం మల్యాద్రితో పాటు పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు సభకు హాజరయ్యారు. టీడీపీ కార్యకర్తలతో అద్దంకి పట్టణం పసుపుమయంగా మారింది. సభలో అనేక స్థానిక అంశాలను ప్రస్తావించిన లోకేష్ టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అద్దంకి నియోజకవర్గాన్ని బాపట్ల జిల్లా నుంచి తొలగించి ఒంగోలు కేంద్రంగా ఉన్న ప్రకాశంలో కలుపుతానని హామీ ఇచ్చారు. ప్రసంగం ముగించే సమయంలో మరోసారి లోకేష్ ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ 'మా రవి మళ్లీ అడుగుతున్నాడు. మీరు అనూహ్యమైన భారీ మెజారిటీతో రవిని గెలిపించండి. టీడీపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలుపుతా. నాదీ బాధ్యత' అని లోకేష్ స్పష్టంచేశారు. ఈ సభలో టీడీపీ బాపట్ల లోక్సభ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల మాజీ ఎంపీ శ్రీరాం మాల్యాద్రి, కొండపి ఎమ్మెల్యే స్వామి, ఉమ్మడి జిల్లాకు చెందిన నాయకులు దామచర్ల జనార్దన్, ఉగ్రనరసింహారెడ్డి, అశోక్‌రెడ్డి, ఎరిక్షన్‌బాబు, ఎం.ఎం.కొండయ్య, విజయ్‌కుమార్, రాష్ట్ర నాయకులు బీసీ జనార్దన్‌రెడ్డి, దామచర్ల సత్య, పత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు డాక్టరు లలిత్, టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్, ఒంగోలు పార్లమెంటు అధ్యక్షుడు నూకసాని బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల గౌరవార్థం

(మొదటిపేజీ తరువాయి)

'పంచ ప్రాణ' గురించి మాట్లాడాను. 'మేరి మతి మేరా దేశ్' ప్రచారంలో పాల్గొనడం ద్వారా, ఈ 'ఐదు సంకల్పాలను' నెరవేర్చడానికి మేము కూడా ప్రమాణం చేస్తాము, అని ఆయన అన్నారు. గత ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం నాడు దేశం మొత్తం 'హర్ ఘర్ తిరంగ అభియాన్' కోసం తరలివచ్చిన విషయాన్ని హైలైట్ చేస్తూ, ప్రమాణ స్వీకారం చేస్తూ, దేశంలోని పవిత్ర మట్టిని పట్టుకుని తమ సెల్ఫీలను yuva.gov.inలో అప్‌లోడ్ చేయాలని ఆయన ప్రేక్షకులకు పిలుపునిచ్చారు. 'అలాగే, ఈసారి కూడా మనం ప్రతి ఇంటిలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలి మరియు ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలి. ఈ ఏడాది వరదలు, కొండచరియలు విరిగిపడటం మరియు తుఫానుల వల్ల నష్టపోయిన ప్రజల ప్రాణాలను కాపాడినందుకు జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం సిబ్బందిని కూడా ప్రధాని మోదీ ప్రశంసించారు. యమునా సహా అనేక నదులలో వరదల కారణంగా, అనేక ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడవలసి వచ్చింది. కొండ ప్రాంతాలలో కూడా కొండచరియలు విరిగిపడ్డాయి. ఇదిలా ఉండగా, దేశంలోని పశ్చిమ ప్రాంతంలో, బైపార్జోయ్ తుఫాను కొంతకాలం క్రితం గుజరాత్లోని ప్రాంతాలను కూడా తాకింది. కానీ ఇన్ని విపత్తుల మధ్య, మనమందరం దేశవాసులం మరోసారి సమిష్టి కృషి శక్తిని తెరపైకి తెచ్చాము, అని ప్రధాని అన్నారు. 'స్థానిక ప్రజలు, ఎన్‌డిఆర్ఎఫ్ జవాన్లు, స్థానిక పరిపాలన నుండి వచ్చిన వారు ఇటువంటి విపత్తులను ఎదుర్కోవడానికి పగలు మరియు రాత్రి శ్రమించారు. వందకు పైగా అరుదైన, పురాతన కళాఖండాలను భారత్‌కు తిరిగి అందించినందుకు అమెరికా ప్రభుత్వానికి మోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశానికి తిరిగి వచ్చిన ఈ కళాఖండాలు 2,500 నుండి 250 సంవత్సరాల నాటివి. ఈ అరుదైన వస్తువులు దేశంలోని వివిధ ప్రాంతాలకు సంబంధించినవని తెలుసుకుంటే మీరు కూడా సంతోషిస్తారు అని, వీటిని టెర్రకోట, రాయి, మెటల్ మరియు కలపతో తయారు చేసినట్లు ఆయన తెలిపారు. వీటిలో కొన్ని మీలో ఆశ్చర్యాన్ని నింపే విధంగా ఉంటాయి. వాటిని ఒక్కసారి చూస్తే మైమరచిపోతారు. వీటిలో 11వ శతాబ్దానికి చెందిన అందమైన ఇసుకరాయి శిల్పాన్ని కూడా మీరు చూడవచ్చు. ఇది మధ్యప్రదేశ్‌కు చెందిన 'అప్సర' డ్యాన్స్ యొక్క ఆర్టవర్క్, అని అతను చెప్పాడు. ఈ జాబితాలో చోళుల కాలం నాటి అనేక విగ్రహాలు ఉన్నాయని, 12వ శతాబ్దానికి చెందిన దేవి మరియు మురుగన్ విగ్రహాలు తమిళనాడు యొక్క గొప్ప సంస్కృతితో ముడిపడి ఉన్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దాదాపు వెయ్యి సంవత్సరాల నాటి గణేశుడి కాంస్య విగ్రహం కూడా భారతదేశానికి తిరిగి వచ్చింది. లలితాసన్‌లోని ఉమా-మహేశ్వర విగ్రహం 11వ శతాబ్దానికి చెందినదని చెబుతారు, ఇందులో ఇద్దరూ నందిపై కూర్చున్నారు. జైన తీర్థంకరుల రెండు రాతి విగ్రహాలు కూడా భారతదేశానికి తిరిగి వచ్చాయి. భగవాన్ సూర్య దేవ్ యొక్క రెండు విగ్రహాలు కూడా మిమ్మల్ని ఆకర్షించగలవు, అని అతను చెప్పాడు. వీటిలో ఒకటి ఇసుకరాయితో తయారు చేయబడింది. తిరిగి వచ్చిన వస్తువులలో కలపతో చేసిన ప్యానెల్ ఉంది, ఇది సముద్ర మథనం యొక్క కథను తెరపైకి తెస్తుంది. 16-17వ శతాబ్దానికి చెందిన ఈ ప్యానెల్ దక్షిణ భారతదేశంతో ముడిపడి ఉందన్నారు. గతే దాది అక్టోబర్‌లో ఉత్తరాఖండ్ మహిళల నుంచి తాను ప్రత్యేకంగా అందుకున్న భోజ్‌పత్ర గురించి ప్రధాని మోదీ ఈ కార్యక్రమంలో మాట్లాడారు. విభిన్నమైన కళాకృతిని భోజ్‌పత్రంపై వారు తనకు బహూకరించినట్లు తెలిపారు. పురాతన కాలం నుంచి గ్రంథాలు, పుస్తకాలను భోజ్‌పత్రాలలోనే భద్రపరుస్తున్నట్లు ప్రధాని మోదీ చెప్పారు. ఉత్తరాఖండ్‌కు వెళ్లే పర్యాటకులు స్థానిక ఉత్పత్తులను ఎక్కువగా కొనేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఐరోపా, ఆసియాతోపాటు హిమాలయాల్లో పెరిగే బెతులా యుటిలిస్ లేదా హిమాలయన్ బిర్చ్ అనే మొక్క బెరుడునే భోజ్‌పత్ర అని పిలుస్తారు. కాగితం కనిపెట్టక ముందు ఈ చెట్టు బెరుడుపైనే గ్రంథాలు రాసేవారు. మహాభారతం కూడా భోజపాత్రపై వ్రాయబడిందని చెప్పాడు. మగ సహచరుడు లేదా మెహ్రం లేకుండా హజ్ చేసిన 4,000 మందికి పైగా మహిళల గురించి మాట్లాడుతూ, ఇది చాలా పెద్ద పరివర్తన అని అన్నారు. ఇంతకుముందు, ముస్లిం మహిళలు మెహ్రం లేకుండా హజ్ చేయడానికి అనుమతించబడలేదు. మన్ కీ బాత్ ద్వారా సౌదీ అరేబియా ప్రభుత్వానికి కూడా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మెహ్రం లేకుండా హజ్‌కు వెళ్లే మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా సమన్వయకర్తలను నియమించారు. గత కొన్నేళ్లుగా హజ్ విధానంలో చేసిన మార్పులను ప్రస్తావిస్తూ, ఇప్పుడు, ఎక్కువ మంది ప్రజలు హజ్‌కు వెళ్లే అవకాశాన్ని పొందుతున్నారు. హజ్ తీర్థయాత్ర నుండి తిరిగి వచ్చిన ప్రజలు, ముఖ్యంగా మా తల్లులు మరియు సోదరీమణులు తమ లేఖల ద్వారా ఇచ్చిన ఆశీర్వాదం చాలా స్ఫూర్తిదాయకం. రెండు వారాల క్రితం డ్రగ్స్‌పై భారత్ భారీ చర్య తీసుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సుమారు 1.5లక్షల కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్న తర్వాత, దానిని ధ్వంసం చేశారు. 10 లక్షల కిలోల డ్రగ్స్‌ను నాశనం చేసిన భారత్ కూడా అద్వితీయ రికార్డు సృష్టించింది. ఈ డ్రగ్స్ ఖరీదు రూ.12,000 కోట్లకు పైగా ఉంది' అని ఆయన చెప్పారు. వారణాసి, అయోధ్య, మధుర మరియు ఉజ్జయిని వంటి భారతీయ పుణ్యక్షేత్రాలు ప్రపంచవ్యాప్తంగా సందర్శకులను ఆకర్షిస్తున్నాయని ఆయన సూచించారు. అమర్నాథ్ యాత్ర చేయడానికి కాలిఫోర్నియా నుండి ఇక్కడికి వచ్చిన ఇద్దరు అమెరికన్ స్నేహితుల గురించి నేను తెలుసుకున్నాను. ఈ విదేశీ అతిథులు అమర్నాథ్ యాత్రకు సంబంధించిన స్వామి వివేకానంద అనుభవాల గురించి ఎక్కడో విన్నారు. వారు ఎంతగానో స్ఫూర్తి పొందారు, వారే అమర్నాథ్ యాత్రకు వచ్చారు... ఇది భారతదేశ ప్రత్యేకత, ఆమె ప్రతి ఒక్కరినీ అంగీకరిస్తుంది, ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి లేదా మరొకటి ఇస్తుందని ప్రధాని మోడీ చెప్పాడు.

పోలవరం ప్రాజెక్టు పూర్తి కాలేదు..

ఇంకా పునాదుల్లోనే ఉంది

- రాష్ట్ర విభజన తీర్మానం జరిగి ఇవాల్టికి పదేళ్లయింది
- వైసీపీ, టీడీపీ బలం కూడా కేంద్రానికే ఉంది
- కేంద్ర ఏం చేసినా.. గట్టిగా ఎదుర్కొనే పరిస్థితిలో అధికార, ప్రతిపక్షాలు లేవు
- మాజీ ఎంపీ ఉండవల్లి

అమరావతి, జూలై 30 (మనం న్యూస్): పోలవరం ప్రాజెక్టు పూర్తి కాలేదని.. ఇంకా పునాదుల్లోనే ఉందని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తూర్పుగోదావరి జిల్లాలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన తీర్మానం జరిగి ఇవాల్టికి పదేళ్లయిందన్నారు. ఉమ్మడి రాజధాని, పోలవరం నేషనల్ ప్రాజెక్టును తీర్మానంలో ప్రస్తావించి.. రాష్ట్ర విభజన చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి రాజధాని అయిన హైదరాబాదు నుండి ఒక్క ఏడాదిలోనే బయటకు వచ్చామని చెప్పారు. దుగరాజపట్నం పోర్టు, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులు కనీసం ప్రారంభించలేదని మండిపడ్డారు. రైల్వే జోన్ ఇస్తామని చెప్పి, మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న రెండు ప్రభుత్వాలు మోడీకి అనుకూలంగా ఉన్నాయని ఉండవల్లి పేర్కొన్నారు. కేంద్ర ఏం చేసినా.. గట్టిగా ఎదుర్కొనే పరిస్థితిలో అధికార, ప్రతిపక్షాలు లేవని తేల్చి చెప్పారు. ఒక్క శాతం ఓట్లు లేకపోయినా.. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చాలా బలంగా ఉందన్నారు. వైసీపీ, టీడీపీ బలం కూడా కేంద్రానికే ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని ఎక్స్‌పోజ్ చేయడానికి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతారని.. అసలు అవిశ్వాస తీర్మానాన్ని గట్టిగా ఎక్స్‌పోజ్ చేయాలంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే చేయాలని అన్నారు. అవిశ్వాస తీర్మానంలో మీ వాదనని గట్టిగా వినిపించాలని.. కేంద్రానికి ఇంత త్వరగా సరెండర్ అయిపోవల్సిన అవసరం లేదని సూచించారు. రాష్ట్రానికి కేంద్రం చేస్తున్న అన్యాయం మీకు తెలిసినా.. ఎందుకు అడగలేకపోతున్నారని ప్రశ్నించారు. రూ.4117 కోట్లు మాత్రమే రెవిన్యూ డెఫిషిట్‌గా కేంద్రం మొదటి నుంచి ప్రభుత్వం చెబుతూ వచ్చిందని.. మొన్న మాత్రం పదివేల కోట్లు మంజూరు చేశారని అన్నారు. కేంద్రం చెప్పిన మాట వింటే.. ఇష్టారీతిన నిధులు విడుదల చేస్తారన్నారు. అయితే.. జగన్మోహన్ రెడ్డి 35 వేల కోట్లు రెవిన్యూ డిఫిషిట్ రావాలని అడిగారని వెల్లడించారు. సీఎం జగన్, చంద్రబాబు కూడా కేంద్రానికి పూర్తిగా సరెండర్ అయ్యారనే భావన కనిపిస్తుందని ఉండవల్లి అభిప్రాయపడ్డారు. బుందేల్ఖండ్‌కి ఏ ప్రాతిపదికన సహాయం చేశారో.. అదే ప్రాతిపదికన చేస్తే రాష్ట్రానికి రావాల్సిన నిధులు రూ.24,350 కోట్లు అని తెలిపారు. టాక్స్ బెనిఫిట్ పెద్దఎత్తున రాష్ట్రానికి రావాల్సి ఉందన్నారు. వీటి గురించి గట్టిగా ఎందుకు నిలదీయడం లేదని నిలదీశారు. రాష్ట్ర విభజన దారుణమైన స్థితిలో జరిగిందని.. షోరూం తెలంగాణకు వస్తే, గోడౌన్ మాత్రమే ఆంధ్రకు వచ్చిందని అభివర్ణించారు. ఆదాయం అంతా తెలంగాణకే లభిస్తోందన్నారు. అవిశ్వాస తీర్మానంలో అన్ని విషయాలు మాట్లాడాలని, ఈ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోవాలని సూచించారు. 20-21లో నేషనల్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నుండి 6 ప్రాజెక్టులు వచ్చాయని, వాటిని ఆదానికి అప్పజెప్పారన్నారు. ఎన్‌హెచ్‌పీసీ లాంటి అగ్రిమెంట్లను ప్రైవేటుకు అప్పచెప్పటం సరికాదన్నారు. ఫైర్ సర్వీసెస్ సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన నిబంధన తొలగించే ప్రయత్నం చేస్తుందని తెలిసిందని.. అది ఏమాత్రం సరికాదని హెచ్చరించారు.

బిజెపి అంటే 'బాబు జనతా పార్టీ' కాదు పురందేశ్వరి

- వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి

న్యూఢిల్లీ, జూలై 30 : ఒక పిల్ల కాలువపై వంతెన కట్టిన అనుభవం కూడా లేని మాజీ మంత్రి రాయపాటి సాంబశివరావుకు పోలవరం కాంట్రాక్టర్‌గా కట్టపెట్టిన ఘనపాటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దక్కుతుందని వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి విమర్శించారు. ఆదివారం విజయ సాయి రెడ్డి మీడియాతో మాట్లాడారు. పోలవరం కాంట్రాక్టర్‌ని మార్చేశారని అర్ధరాత్రి వరకు ప్రాజెక్ట్ పాఠాలు చెప్పారని, కాంట్రాక్టర్ తమరు చెప్పినవారుంటే ఓకేనా? అని బాబును నిలదీశారు. అమ్మా బిజెపి ఎపి అధ్యక్షురాలు పురందేశ్వరి బిజెపి అంటే బాబు జనతా పార్టీ కాదని చురకలంటించారు. బాబుది స్క్రిప్ట్ అని, వదనిది డైలాగ్లు కొడుతుందని, తండ్రి పెట్టిన పార్టీపై ప్రేమ అని, మరిది కళ్లలో ఆనందమే టార్గెట్ అని అన్నారు. ఇండియా పేరును విపక్షాలు రాజకీయాలకు ఉపయోగించడం చట్ట విరుద్ధమని మండిపడ్డారు. దేశ ప్రజలందరికీ ప్రాతినిధ్యం వహిస్తున్నారనడం వంచించడమే అవుతుందన్నారు. చిహ్నాలు, పేర్లతో చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని, ప్రతిపక్ష కూటమికి దేశం పేరు పెట్టడాన్ని అనమతించవద్దని కోరారు.

మన్ కీ బాత్‌ను రాజకీయాలకు ముడి పెట్టొద్దు

(మొదటిపేజీ తరువాయి)

విగ్రహాలను అమెరికా నుంచి తిరిగి తెస్తున్నామని మోడీ తెలిపారన్నారు. మధ్యప్రదేశ్‌లోని విచార్‌పూర్ అనే గ్రామాన్ని మినీ బ్రెజిల్‌గా పేర్కొంటారని, అక్కడి పిల్లల్లో ఫుట్‌బాల్ క్రీడకి కావాల్సిన నైపుణ్యం వారి జీన్స్‌లోనే ఉందని కొనియాడారు. విచార్‌పూర్ ఒక చిన్న ఆదివాసీ గ్రామమని చెప్పారు. మన్ కీ బాత్ ప్రజల్లోకి బాగా చొచ్చుకుపోయిందని చెప్పుకొచ్చారు. కాగా.. మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా మోడీ మొదట హిందీలో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. అనంతరం 11:30 నుంచి తెలుగులో మాట్లాడారు. దేశంలో డ్రగ్స్, మత్తు పదార్థాలు లేకుండా చేయడం.. యువతను వాటి నుంచి దూరం చేయడంపై ప్రధాని ప్రసంగించారు. 75 సంవత్సరాల స్వతంత్రం వేడుకల సమయంలో యువత ప్రాధాన్యత గురించి మోడీ చెప్పారు. పలు దేశాల్లో ఉండిపోయిన భారత కళాకృతులను వెనక్కు తీసుకొచ్చామన్నారు. అలాగే.. తిరుపతిలో భక్తులు, యాత్రికుల కోసం ప్రసాద్ స్కీంను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.

స్వర్ణముఖి నది ఇసుక రీచ్‌లో విద్యార్థి మృతి

(మొదటిపేజీ తరువాయి)

స్వర్ణముఖినదిలో ఇసుక రీచ్‌లోని గుంటలో ఈతకు వెళ్లారు. ఇసుక 20 అడు గులపైగా తోడి వేయడంతో లోతుగా గుంట ఏర్పడింది. కార్తీక్ ఈత కొడుతూ గుంటలోని ఇసుకలో కూరుకుపోయి మునిగిపోయాడు. ఈతకు వెళ్లిన తోటి స్నేహితులు కాపాడేందుకు విఫల యత్నం చేశారు.వారివల్ల కాక పోవటంతో, సహాయం కోసం కేకలు వేసారు. స్థానికులు పరుగుపరుగున వచ్చి కార్తీక్‌ను వెలికితీయగా అప్పటికే మృతి చెందాడు. సమాచారం అందుకున్న చంద్రగిరి సీఐ రాజశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకుని, మృత దేహాన్ని పరిశీలించి, పంచానామా నిర్వహించి, పోస్ట్ మార్టం నిమిత్తం తిరుపతి మెడికల్ కళాశాల తరలించారు. మృతి చెందిన విద్యార్థి కార్తీక్ కర్నూలు జిల్లా, డోన్ కు చెందిన వాడుగా గుర్తించారు.

సమస్యలు లేని పుంగనూరుగా తీర్చిదిద్దా

(మొదటిపేజీ తరువాయి)

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రూ. 7.90 లక్షలతో మంజూరైన సిసి రోడ్డుకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పుంగనూరు పట్టణంలో నాలుగు రోజుల వార్డు బాటలో భాగంగా 25 వార్డుల్లో ఈ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణంలో అక్కడక్కడా చిన్నపాటి సమస్యలు తెలియవచ్చాయని, వీటిని వెంటనే పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని, అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గత నాలుగున్నర కాలంలో పుంగనూరు పట్టణం రెట్టింపు వేగంగా అభివృద్ధి చెందిందని, జాతీయ స్థాయిలో అవార్డులు కూడా అందుకుందన్నారు. రానున్న కాలంలో పట్టణంలో అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు కల్పించి మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు మున్సిపాలిటీ పరిధిలో పూర్తి సంతృప్తి స్థాయిలో లబ్ధిదారులకు అందజేయడం జరుగుతున్నదని, ఇంకా ఎవరికైనా పథకాలు అందని పక్షంలో వారి అర్హత మేరకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద కళల కార్పొరేషన్ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పికెఎం ఉడా చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అమ్ము, మునిసిపల్ చైర్మన్ ఆలీమ్ భాషా,వైస్ ఛైర్మన్ లలితమ్మ, మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, ఎంపీపీ భాస్కర్ రెడ్డి, తహసీల్దారు సీతారాం, ఇతరసంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు, నాయకులు పెద్దిరెడ్డి, జింకా చలపతి, ఎంఆర్‌సి రెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు ఒకటో తేదీకల్లా పింఛన్ ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యమిస్తుందని తెలిపారు. గతంలో నుంచి ఉద్యోగుల కౌన్సిల్ సమావేశాలకు ముఖ్యమంత్రులు హాజరు కావడం ఆనవాయితీగా వస్తోందని చెప్పారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్, మంత్రులు ఈ సమావేశానికి హాజరుకానున్నట్టు బండి శ్రీనివాసరావు తెలిపారు.

పవన్ అంగడిలో సరుకు..

(మొదటిపేజీ తరువాయి)

రాంబాబు చేసిన వ్యాఖ్యలు మరోసారి కలకం రేపాయి. మంచి చేస్తేనే.. ఓటు వేయండి అని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ తప్ప మరెవరూ లేరని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. బీసీలకు పిలిచి పదవులు ఇస్తున్న ముఖ్యమంత్రి జగన్ అని కొనియాడారు. అంతేకాకుండా సత్తెనపల్లిలో తన విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. లోకేష్ టీడీపీకి శని అని.. టీడీపీ వాళ్ళు అది తెలుసుకోవాలని మంత్రి అంబటి ఆరోపించారు.

ప్రాజెక్టుల సందర్శనకు చంద్రబాబు రూట్ మ్యాప్ ఖరారు

అమరావతి, జూలై 30 (మనం న్యూస్): రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు తెలుగుదేశం అధినేత చంద్రబాబు రూట్ మ్యాప్ ఖరారైది. ఆగస్టు ఒకటో తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్న ఆయన.. మచ్చుమర్రి, బంకచర్ల ప్రాజెక్టులను సందర్శించనున్నారు. అదే రోజు నందికొట్కూరులో రోడ్ షో, బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఆగస్టు 2న కొండాపురం ప్రాజెక్టును పరిశీలించి.. పులివెందులలో రోడ్ షో నిర్వహించనున్నారు. అనంతరం పూల అంగళ్ల సర్కిల్ బహిరంగ సభలో పాల్గొంటారు. ఆగస్టు 3న ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పేరూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, గొల్లపల్లి రిజర్వాయర్లను పరిశీలించనున్నారు. అదే రోజు పెనుగొండ నియోజకవర్గ పరిధిలోని కియా కార్ల పరిశ్రమను సందర్శించనున్నారు. నాలుగో తేదీ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పలమనేరు బ్రాంచ్ కెనాల్ సందర్శించిన అనంతరం పూతలపట్టులో రోడ్ షో, బహిరంగ సభలో పాల్గొంటారు. 'పెన్నా టు వంశధార' పేరుతో చంద్రబాబు ఆగస్టు 1 నుంచి పది రోజుల పాటు ప్రాజెక్టుల సందర్శన చేయనున్న సంగతి తెలిసిందే.

భాకరాపేట బస్టాండ్‌లో మురుగుకు మరగాల్సిందే..!

- స్వచ్ఛభారత్ తిప్పలు ప్రయాణికులకు ఇంతింత కాదయ్యా

చిన్నగొట్టిగల్లు, జూలై 30, మనం న్యూస్: చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట బస్టాండ్ ఆవరణంలో ఉన్న మరుగుదొడ్లు సక్రమంగా పనిచేయకపోవడంతో, మలమూత్ర విసర్జనలకు వెళ్లాల్సిన ప్రయాణికులు, తీవ్రంగా ఇబ్బందులకు గురి అవుతున్నారు. తిరుపతి మదనపల్లికి వెళ్లాల్సిన జాతీయ రహదారి మార్గ ప్రయాణికులు, భాకరాపేట మీదుగా ప్రయాణించాల్సి ఉంది. మరోవైపు తిరుపతికి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న తలకోన పుణ్యక్షేత్రానికి వెళ్లాల్సిన భక్తులకు ప్రయాణికులకు భాకరాపేట ప్రధానమైన కూడలిగా నిర్మితమై ఉంది. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే భాకరాపేట బస్టాండ్ పేరుకు మాత్రమే బస్టాండ్‌గా ఉంటుంది కానీ ఊరి దిబ్బంతా బస్టాండ్ ఆవరణంలోనే ఉంటుంది. మురుగునీటి కాలువల నిల్వ, హోటల్స్ గుండా వెళ్లే వ్యర్థపదార్థాలు, చెత్త చెదార నిల్వలు భాకరాపేట బస్టాండ్‌కు నిలయంగా ఉంటుంది. ఆ మురికి నీటి కాలువలలో పందులు సేద తీరుతు ండడంతో ప్రజలు రోగాల అంచున నిలబడి ఉండేటట్లుగా ఉంటుం ది.ఈగలు దోమలు తమ పిల్లా జల్లలతో ఏం చెక్క చక్కర్ల కొడుతూ తమ ఉనికిని చాటుకునే సామ్రాజ్య విస్తరణ, భాకరాపేట బస్టాండ్ లోనే సాధ్యమవుతుందన్న రీతిలో తమ పాలన కొనసాగి స్తున్నాయి. స్వచ్ఛ భారత్ లో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేయించే అధికారులు భాకరాపేట బస్టాండ్ వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం మురుగుకు పోవాల్సిన ప్రయాణికులు తమకు వస్తున్న మురుగుతోనే మురిగిపోవాల్సి వస్తుందని పలువురు తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రతి గురువారం భాకరాపేట సంత కు వచ్చే పల్లె ప్రజలకు మహిళలకు అవసరమయ్యే మరుగుదొడ్లు పనిచేయకుండా మూలన పడడంతో, చిచ్చుకు పోవాలంటేనే వారి బాధలు చెప్పడానికే వర్ణనాతీతం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరుగుదొడ్లను నిర్మించి స్వచ్ఛభారత్ లక్ష్యాన్ని చేరుకునేలా చర్యలను చేపట్టాలని కోరడం గమనార్హం.

వైసీపీ పాలనలో అట్టడుగు వర్గాలకు అన్యాయం

- రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామీ

రామకుప్పం, జూలై 30, మనం న్యూస్ : రామకుప్పంలో ఆదివారం రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామీ ఆధ్వర్యంకో తెలుగుదేశం పార్టీ ఎస్సీల సమీక్షా సమావేశం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షుడు మునస్వామీ మాసట్లాడతూ వైసీపీ పాలనలో అట్టడువర్గాలకు అడుగడుగునా అన్యాయం జరిగిందని వై. సి. పి ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. టీడీపీ పాలనలో సీఎంగా చంద్రబాబునాయుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ ల ద్వారా విరివిగా స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలు వృత్తి పనిముట్లు, బిందు సేద్యం పరికరాలు అందించి ఆదుకున్నారన్నారు. అదేవిధంగా వారికి ప్రత్యేక కాలనీలు నిర్మించి , ఎల్ ఈ డీ వీధి బల్బులు, సీసీ రోడ్లు, రక్షిత మంచినీటి పథక నిర్మాణాలు చేపట్టారన్నారు. టీడీపీ పాలనలో ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా ఎస్సీలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఎస్సీ కార్పొరేషన్ తో బాటు అన్ని కార్పొరషన్లు అలంకార ప్రాయంగా మారాయన్నారు. వాటి నిధులను పక్క దోవ పట్టించి ఎస్సీలకు మోసం చేస్తున్నారన్నారు. ఈ విషయాలన్నీ నేతలు, కార్యకర్తలు ప్రతి ఎస్సీ కుటుంబాలను నేరుగా కలిసి గత టి. డి. పి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధికార్యక్రమాలను వివరించి , రానున్న ఎన్నికల్లో అందరూ టిడిపికి మద్దతు నియోజక వర్గంలో చంద్రబాబునాయుడు కి లక్ష్య ఓట్లు మెజార్టీ లక్ష్యంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి జయశంకర్ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కామరాజునాయక్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నియోజకవర్గ నాయకులు శంకర్ చలం, హనుమంతు,మజీ సర్పంచ్ లు రామకృష్ణప్ప, కృష్ణప్ప, శ్రీనివాసులు, వెంకటరమణ, నారాయణస్వామీ, అప్పి, బాలకృష్ణ, శంకర్, పెద్దురు బాబు, గిరి,బాబు తదితరులు పాల్గొన్నారు

రాజకీయంగా ముదిరాజులు అభివృద్ధి చెందాలి

శ్రీకాళహస్తి, జూలై 30, మనం న్యూస్ : ముదిరాజులు రాజకీయంగా అభివృద్ధి సాధించాలని ముదిరాజు సంఘశీ నేతలు కోరారు. శ్రీకాళహస్తి పట్టణం మహేష్ కళ్యాణ మండపంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నేతలు మాటాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ముదిరాజు కులస్తులు 20 వేల మంది ఉన్నారు వారికి రావలసిన పదవులు దక్కడం లేదని అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజులకు సముచిత స్థానం కల్పిస్తూ ప్రత్యక్ష పదవులు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరారు. ముదిరాజ్ కులస్తులు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఐక్యమత్యమే ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా ఉండాలని ముదిరాజ్ కులస్తులకు ఏ సమస్య వచ్చినా అందరూ వారికి భరోసాగా ఇవ్వాలని కోరారు. తొందరలో గ్రామ కమిటీలు. మండల కమిటీలు. వివిధ అనుబంధాలు కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కమిటీలు ద్వారా భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు. ముదిరాజ్ వివాహ వేదిక. ముదిరాజ్ ప్రతిభావంతమైన విద్యార్థులకు ప్రోత్సాహకాలు. విశ్రాంత ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాలు. నిరుపేద కుటుంబాలకు తమ వంతు సాయం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్నయ్య. పి బత్తినయ్య. వెంకటరమణయ్య. పూల ఆనంద్. చిట్టేటి చిన్నా. కోటేశ్వరరావు. గోవిందస్వామి. వెంకట కృష్ణయ్య. ఆకుల గురుమూర్తి. అయ్యప్ప. ఆర్ సుబ్రహ్మణ్యం. వెంకటేశ్వర్లు. సుధాకర్. ఈశ్వర్. రాజా. కృష్ణ. భాస్కర్. సతీష్. వేణు. నరేంద్ర. శివ. సురేంద్ర. దేశయ్య. అంకయ్య. తదితరులు పాల్గొన్నారు.

బీసీల ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తున్న జగన్

- టిడిపి గాండ్ల, తెలికుల బీసీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు

శ్రీకాళహస్తి, జూలై 30, మనం న్యూస్ : వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి జగన్మోహన్ రెడ్డి బీసీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా అవహేళన చేస్తూ బీసీలను అణగదొక్కాలని ప్రయత్నం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ గాండ్ల, తెలికుల బీసీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మరియు తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ సోషల్ మీడియా ఇంచార్జ్ కన్నావరం హరిబాబు పత్రికా ముఖంగా విమర్శించారు 15 సంవత్సరాల పసిబిడ్డపై వైసిపి గుండాలు దాడి చేసి నోట్లో పేపర్ పెట్టి కాళ్లు చేతులు కట్టేసి పెట్రోల్ పోసి తగలబెట్టేసారని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా 9 ఏళ్ల అతి చిన్నారి బాలికపై అత్యాచారం చేసి కేసు కట్టనీయకుండా కుటుంబాన్ని బెదిరిస్తూన్నారని మరో బీసీ వ్యక్తిని పీక కోసి చంపేశారని మరొకరిని అత్యంత పాశవికంగా హత్య చేశారన్నారు ఇలా అధికార పార్టీ నేతల చేతుల్లో బీసీ నేతల కుటుంబాలు హత్యకు గురై రోడ్డున పడి ఆవేదనతో ఉంటే మా రాష్ట్ర కార్యదర్శి అయినటువంటి నారా లోకేష్ ఒంగోలు పట్టణంలో యువగళం పాదయాత్ర వేదికగా ఆ యొక్క బీసీ కుటుంబాలకు భరోసా ఇస్తే పెయిడ్ ఆర్టిస్టులని అవహేళన చేయడానికి బీసీ వ్యక్తిగా ఉండి మోపిదేవి వెంకటరమణ సిగ్గుపడాలి అన్నారు. ఎప్పుడైనా సరే తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నంటే ఉంటారని తెలిపారు.

చిత్తూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ కుల క్షత్రియ చైతన్య యాత్ర

- భారీ ర్యాలీ బంగారుపాలెం నుండి పలమనేరుకు

బంగారుపాలెం, జూలై 30, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ బంగారుపాలెం మండలంలో వన్నియ .అగ్ని. కుల క్షత్రియ చైతన్య సదస్సును ఆదివారం 12:30 గంటల ప్రాంతంలోబంగారు పాలెం మండలంలోని బెంగళూరు చెన్నై జాతీయ రహదారి మీదగా వన్నియ కుల క్షత్రియ వారి అధ్యక్షులు. హేమగిరి. ఉప అధ్యక్షులు శంకర్. సెక్రటరీ సురేష్. జైన్ సెక్రెటరీ కుమార్ గౌడ్. పలువురు వారిఆధ్వర్యంలో భారీ గా బాన సంచల పేలుస్తూ వారి రాష్ట్రఅధ్యక్షులు. డాక్టర్ రాజన్నకు ఘనముగా సాలవల కప్పి గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన్యకుల క్షత్రియ సంఘం సభ్యులందరూ పలమనేరులో జరుగు సంగం కులస్తులు భారీగా తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం కావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ వన్నియ. అగ్ని. కుల క్షత్రియ సంఘం నాయకులకు ప్రభుత్వం పై తగు సహాయనిధిగా పది లక్షల రూపాయలు పలమనేరు జరుగు మహాసభలో వన్నియ కుల క్షత్రియ సంఘమునకు ఇచ్చుచున్నారు. పైగా మన కుల అభివృద్ధికి గాను వన్ వన్నియ కులస్తులకు పెద్దలు అందరూ కలసి ఈ చైతన్య సదస్సు నందు మన కులస్తులు అభివృద్ధికి గాను తీర్మానం లు. జిల్లాలో కుల గణ చేయుటకు. పిల్లల అభివృద్ధికి తోడ్పడుట. రాజకీయ ఎదుగుదలకు సహరించుట. నియోజకవర్గం నందు వృధఆశ్రమలకు ఏర్పాటు చేయుట. కృషి చేయుట కులస్తులు సూచనలపై తీర్మానం చేయడంపై అవగాహన కల్పిస్తామని అన్నారు. ఈ సమావేశానికి పలమనేరు ఎస్ వి ఎస్ కళ్యాణ మండపం మదనపల్లి రోడ్డులో జరునని తెలిపారు. ఈ అధ్యక్షులు సి ఆర్ రాజన్నకు బంగారుపాళ్యం నుండి పలమనేరు వరకు భారీగా స్వాగతం పనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మోహన్ గౌడ్. జైపాల్ గౌడ్. రవీంద్ర గౌడ్. త్రిమూర్తి. లోకనాథం. బాబు. జెసిబి జగ్గ. కనకాద్రి. బాలసుబ్రమణ్యం. సుబ్రహ్మణ్యం. పలువురు వన్నియ. కులస్తులు పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాల విశ్వాసాల నుండి పుట్టింది తెలుగుదేశం పార్టీ

- బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లకు పూర్తిగా మోసం చేసిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి..
- రాష్ట్ర భవిష్యత్ కు చంద్రబాబు గ్యారంటీ నియోజకవర్గ పరిశీలికులు
- గాజుల ఖాదర్‌భాషా

కుప్పం, జూలై 30, మనం న్యూస్: రాష్ట్ర అభివృద్ధి పేదరిక నిర్మూలన సంక్షేమ కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీకే సాధ్యమని కుప్పం నియోజకవర్గం పరిశీలకులు గాజుల ఖాదర్ భాషా పేర్కొన్నారు.ఆదివారం నాడు మల్లనూరు మరియు వెండుగాం పల్లి పంచాయతీల నందు కుప్పం మండల రూరల్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ అధ్యక్షతన క్లస్టర్ మరియు బూత్ యూనిట్ ఇన్చార్జిలా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిఈ సందర్భంగా గాజుల ఖాదర్బాషా మాట్లాడుతూ..వైసీపీ నాయకులకు భయం పట్టుకున్నదని వారు రాష్ట్రం వదిలిపోయే పరిస్థితి తొందరలో ఉన్నదని తీవ్రంగా దుయ్యబట్టారు రాష్ట్రానికి చంద్రబాబు గ్యారెంటీ జగన్మోహన్ రెడ్డి గారికి వారి కుటుంబ సభ్యులే నమ్మడం లేదని మరి అటువంటి ముఖ్యమంత్రి నీ రాష్ట్ర ప్రజలు కూడా నమ్మే పరిస్థితిలో లేదన్నారురాష్ట్రంలో అభివృద్ధి అడ్రస్ లేదని సంక్షేమ కార్యక్రమాలు అన్ని రద్దుచేసి పేద ప్రజలను పాతాళానికి తొక్కేశారని గాజుల ఖాదర్ బాషాచెప్పారు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గద్దెనెక్కుతారని చెప్పారు ప్రస్తుతం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఎక్కడికి వెళ్ళినా బ్రహ్మ రథం పడుతున్నారని తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ ఎన్నికల మేనిఫెస్టో చూసి వైసిపి ప్రభుత్వానికి భయం పుట్టుకొచ్చిందని ఎద్దేవ చేశారు రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు తప్ప వాటిని కూడా సంవత్సరం కత్తిరిస్తూ బట్టన్ నొక్కడం జరుగుతుందన్నారు రాష్ట్రంలో రోడ్లు డ్రైనేజీలు చెక్ డ్యాములు చెరువులు ప్రాజెక్టులపై దృష్టి పెట్టకుండా బట్టను నొక్కుతూ ప్రజలకు మేము ఎన్నికల మేనిఫెస్టో 98 శాతం పూర్తి చేశామని నాయకులు చెప్పుకుంటూ పోతున్నారని గాజుల ఖాదర్ బాషా అన్నారు ధరల పెరుగుదల విద్యుత్ చార్జీలు బస్సు చార్జీలు పెంపు ఇంటి పన్ను నీటి పన్ను చెత్త పన్ను రిజిస్ట్రేషన్‌ల పెంపు తదితర అంశాలు తో ప్రజలు చాలా బాధపడుతున్నారని చెప్పారు రాష్ట్రంలో బీసీలు 32 మందిని హతమార్చారని 720 మందిపై అక్రమ కేసులు బనాయించారని 2200 మందిపై దాడులు చేశారని చెప్పారు బీసీ లందరూ ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు ఈ కార్యక్రమంలో కుప్పం రూరల్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ క్లస్టర్ ఇంచార్జీలు రామచంద్ర మరియు యూనిట్ ఇన్చార్జీలు బూత్ ఇంచార్జీలు, బూత్ లెవెల్ ఏజెంట్లుతదితరులు పాల్గొన్నారు

కురుబ సంఘం మేధావి ఫోరమ్ సమావేశం

- కనకదాసు విగ్రహ ఏర్పాట్లు

తిరుపతి, జూలై 30, మనం న్యూస్ : కురవకుల మేధావి సంఘం ఫోరం సమావేశం లో భక్త కనకదాసు విగ్రహాన్ని ఏర్పాటుకై మేధావి వారం సమావేశాన్నికురుబ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ జబ్బల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక యూత్ హాస్టల్ నందు ఆదివారం కురుబ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ జబ్బల శ్రీనివాసులు పాల్గొని కురుబ సంఘం మేధావి ఫోరమ్ నాయకులతో,స్థానిక, డిస్ట్రిక్ట్ నాయకులతో సమావేశం ఈ సమావేశ ముఖ్యాంశాలు ఏమనగా ,నూతనంగా ఏర్పడిన కార్యవర్గం నాలుగు అంశాలపై ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేస్తుంది .1 టీటీడీ వారి తరపున కనకదాస విగ్రహాన్ని అలిపిరి ప్రాంతాల్లో ప్రతిష్టింపజేయుటకు ప్రయత్నం .2 కనకదాసు భవనం కోసం తిరుపతిలో మూడు ఎకరాల స్థలం మంజూరు కోసం ప్రయత్నం .3)అలాగే భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి ఐదు కోట్ల నిధులు మంజూరుకు ప్రయత్నం .4 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినట్లుగా కురువ బంధువులకు గొర్రెలు మేకలు 90% సబ్సిడీతో ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్నిజిల్లాలోని కురబలకు ఇవ్వాలని అందించడం 5 రాయల సీమలో ఇప్పటివరకు ఒక్క ఎమ్మెల్సీ గాని నామినేటెడ్ పోస్టు కురుబలకు ఇవ్వలేదు కాబట్టి ఇకమీదటైనా కురబలకు కేటాయించాలని మనవి చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాస్ దర్శకత్వం మేధావి ఫోరం సభ్యులు ఐఆర్ఎస్ యాదగిరి ప్రగతి ఆర్గనైజర్ కె.వి రమణ ,సీఐ లీలారాణి మాజీ జిల్లాకురవ సంఘం అధ్యక్షులు రామచంద్రయ్య మరియు తిరుపతి జిల్లా కురవ సంఘం సభ్యులు కురవ బంధువులు పాల్గొన్నారు.

నారాయణగిరి శ్రీవారి పాదాల వద్ద వేడుకగా ఛత్రస్థాపనోత్సవం

తిరుమల,జూలై 30, మనం న్యూస్: తిరుమల నారాయణగిరి శ్రీవారి పాదాల వద్ద ఆదివారంఛత్ర స్థాపనోత్సవంవే డుక గాజరిగింది. ఈ సందర్భంగా శ్రీవారి పాదాల వద్ద టీటీడీ అర్చక బృందం ప్రత్యేకంగా అలంకరించిన గొడుగును ప్రతిష్టించారు. తిరుమల శ్రీవారి ఆలయం నుండి పూజా సామగ్రి, పుష్పాలు, నైవేద్యం, గొడుగుతో మంగళవాయిద్యాల నడుమ ఆలయ మాడ వీధుల గుండా అర్చక బృందం మేదరమిట్టకు చేరుకున్నారు. అక్కడి నుండి నారాయణగిరికి విచ్చేశారు. ముందుగా శ్రీవారి పాదాలకు తిరుమంజనం చేపట్టారు. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం అలంకారం, పూజ చేసి నైవేద్యం సమర్పించారు. వేదపారాయణదారులు ప్రబంధ శాత్తుమొర నిర్వహించారు. ఆ తరువాత భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. తిరుమల ఏడుకొండల్లో అత్యంత ఎత్తయిన నారాయణగిరి శిఖరంపై కలియుగంలో శ్రీవేంకటేశ్వర స్వామివారు మొదటగా కాలు మోపినట్లు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ద్వాదశి నాడుఛత్రస్థాపనో త్సవం నిర్వహిం చారు. ఈ ఉత్సవానికి మరో నమ్మకం కూడా ఉంది. సాధార ణంగా ఈ కాలంలో గాలులు ఎక్కువగా వీస్తాయి. నారాయణ గిరి శిఖరం ఎక్కువ ఎత్తులో ఉండడంతో మరింత ఎక్కువగా గాలులు వీస్తాయి. ఈ గాలుల నుంచి ఉపశమనం కల్పించాలని వాయుదేవుని ప్రార్థిస్తూ ఇక్కడ గొడుగును ప్రతిష్టిస్తారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుల్లో ఒకరైన ఎటి.గోవిందరాజ దీక్షితులు, అర్చకులు ఎ.గోవిందాచార్యులు, ఏఎస్.కృష్ణచంద్ర దీక్షితులు, పార్వత్తేదార్ ఉమామహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో కొనసాగుతున్న అక్రమ కట్టడాలు

గుర్రంకొండ, జూలై 30, మనం న్యూస్: అన్నమయ్య జిల్లా గుర్రకొండ ఇందిరమ్మ కాలనీ అక్రమ కట్టడాలకు అడ్డాగా మారింది.ఇందిరమ్మ కాలనీ హైవే రోడ్డుకు ఆనుకొని ఉన్నందున నివాస గృహాల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన స్థలంలో వ్యాపార సముదాయం నిర్మించడం కాకుండా ముందు భాగాన ఉన్న ఖాళీ స్థలంలో నూతనంగా మరో రూము నిర్మాణానం చేపట్టారు. దానికి ఎవరు అనుమతి ఇచ్చారో తెలియడం లేదని కాలనీ వాసులు అనుకొంటున్నారు.సదరు ఇంటిలో కాపురమైతే లేరు కానీ దుకాణాలు మాత్రం ఉన్నాయి.ఇలాంటి కట్టడాలు అధికారులు అడ్డుకోకుంటే కాలనీకి రోడ్డు పొడవునా ఎవరికి ఇష్టము వచ్చినట్లు వారు రూములు కట్టుకొనే అవకాశం ఉంది. ఇంతవరకు అధికారులు ఈ కట్టడాన్ని గమనించారో లేదో తెలియడం లేదని, వెంటనే అధికారులు స్పందించి అడ్డుకుంటారో లేదో వేచి చూద్దామని ప్రజలు గుసగుసలాడుకొనుచున్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కస్తూరిబా బాలికలకు ఉచిత దంత శిబిరం

కుప్పం, జూలై 30, మనం న్యూస్ : కుప్పం లయన్స్ క్లబ్ అధ్వర్యంలో మరియు కుప్పం స్థానిక కె.సి.ఆసుపత్రి వారి పర్యవేక్షణలో గుడుపల్లి లోని కస్తూరిబా బాలికల పాఠశాల విద్యార్థినిలకు ఆదివారం నాడు ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ జోనల్ చైర్ పర్సన్ డా. ఎ.మహేష్ మరియు కుప్పం లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుప్పం నలుమూలల ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతూ వస్తున్నామని, ముఖ్యంగా వైద్య, విద్య పరమైన కార్యక్రమాల ద్వారా అటు ప్రజల ఆరోగ్యానికి ఇటు విద్యార్థుల భవిష్యత్తుకు లయన్స్ క్లబ్ బాసటగా నిలిచి వారి భవిష్యత్తుకు అండగా ఉండే విధంగా లయన్స్ క్లబ్ సేవా కార్య క్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే గుడి పల్లి మండలంలోని స్థానిక కస్తూరిబా బాలికల పాఠశాల విద్యార్థినిలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, తమ క్లబ్ సభ్యులైనటువంటి కెసి ఆసుపత్రి యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని చేయాలని అడిగిన వెంటనే ముందుకు వచ్చి ఈ కార్యక్రమానికి వారి పూర్తి సహాయ సహకారాలు అందించడం ఎంతో ఆనందంగా ఉందంటూ లయన్స్ క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

అదేవిధంగా సేవా కార్యక్రమాలలో ఎవరికి అందని స్థాయిలో ఎవరు చేయలేని సేవలను కరోనా సమయంలో అందించిన నటుడు సోనుసూద్ జన్మదిన వేడుకలను ఈ కార్యక్రమం ద్వారా చేపట్టడం జరిగింది. అదే విధంగా ఈ కార్యక్రమానికి గుడిపల్లి మండలంలోని సాయి గీత ఫిలిం మేకర్స్ సభ్యులు సతీష్, నరసింహ ,హెచ్.ఎమ్. సోమశేఖర్ మరియు

వారి బృందం పాల్గొని వారి సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి ప్రసాద్, అడ్మిన్‌స్ట్రేటర్ పీ.జీ సెల్వం, డైరెక్టర్లు లెనిన్, మరియు సభ్యులు సుబ్బు, మణి పలువురు పాల్గొన్నారు.

గంగాధరంను పరామర్శించిన బొజ్జల బృందమ్మ

తొట్టంబేడు, జూలై 30, మనం న్యూస్: మండలంలోని శేషమ నాయుడు కండ్రిగ గ్రామ పంచాయతీ అరుంధతి వాడకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు గంగాధరం శ్రీకాళహస్తి కి పోవుచుండగా కామి హరిజనవాడ వద్ద మోటార్ సైకిల్ ను బస్సు డీ కొనగా క్రింద పడి కాలు విరిగిపోవడంతో తిరుపతి లోని ఏ లైట్ హాస్పిటల్ నందు చికిత్స పొంది స్వ గ్రామం అయినా శేషమనాయుడు కండ్రిగ చేరుకోవడంతో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీ మణి బృందమ్మ పరామర్శించి పండ్లు ఇచ్చి త్వరగా కోలుకుని రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సమయత్వం కావాలని సుదీర్ బాబును అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు పాల సొసైటీ మాజీ చైర్మన్ రావిళ్ల. మునిరాజా నాయుడు మహిళా నాయకురాలు మల్లేశ్వరి ఉప సర్పంచ్ రాజేష్, వార్డు మెంబర్ పరశురామ్ మాజీ సర్పంచ్ వెంకట రత్నం, గోపి శంకర్ నాయుడు, పెంచలయ్య, ప్రభాకర్ చెంచయ్య ,బొమ్మయ్య చంద్రబాబు రాఘవలు భాస్కర్ పవన్ పాల్గొన్నారు

డాలర్స్ గ్రూపు 10వ వార్షికోత్సవ వేడుకలు

తిరుపతి, జూలై 30, మనం న్యూస్ : తిరుప తికి చెందిన రియల్ ఎస్టేట్ సంస్థ డాలర్స్ గ్రూపు 10వ వార్షికోత్సవ వేడుకలు డాల ర్స్ గ్రూప్ సమస్త అధినేత డాక్టర్ దివాకర్ రెడ్డి చంద్రగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు చంద్రగిరి, తిరుపతి, నియోజకవర్గాల నుంచి పార్టీలక తీతంగా నాయకులు, ప్రజలు వేలాదిగా తరలి వచ్చారు. డాలర్స్ గ్రూపు అధినేత, యువ నాయకుడు దివాకర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమం అనంతరం దివాక ర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, గడిచిన పదేళ్లుగా అంచలంచ లుగా ఎదిగి డాలర్స్ గ్రూప్ ఈ స్థాయికి చేరిందన్నారు. ఈ ప్రయాణంలో కస్టమర్ల నుంచి చిన్న ఫిర్యాదు కూడా లేకుండా తమ సంస్థ ముందుకు వెళుతోందని అన్నారు. వ్యాపారంలో ముందుకు వెళ్లడమే కాకుండా నిరంతరం సేవా కార్యక్రమాల్లోనూ డాలర్స్ గ్రూప్ ముందుంటుందని దివాకర్ రెడ్డి తెలిపారు. ప్రస్తు తానికి రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదని, ప్రజలు శ్రేయోభి లాషులు ఆశిస్తే భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటానని అన్నారు. అన్ని పార్టీల నుంచి తనకు ఆహ్వానం ఉందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.ఈ కార్యక్రమం నిర్వహణలోనూ ఎన్నో బెదిరిం పులు ఎదురయ్యాయని, తాను వాటిని పట్టించుకునే వ్యక్తిని కాదని, ఇప్పటివరకు రాజకీయాలకు సంబంధం లేకుండా నే ముందుకు వెళుతున్నానని దివాకర్ రెడ్డి అన్నారు. వైసిపి, టిడిపి, బిజెపి, వామపక్ష పార్టీలకు చెందిన పెద్ద సంఖ్యలో నేతలు ఈ వార్షికోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ఏ పార్టీ టికెట్ ఇస్తే ఆ పార్టీలో చేరే అవకాశాలు వున్నాయి ఈ సందర్భంగా జబర్దస్త్ టీం తో కామెడీ షో సబికులను అలరించింది.

చిన్నపిల్లల కంటి చూపుపై ప్రత్యేక శ్రద్ధ చూపండి

- సీఈవో డాక్టర్ రమేష్ చంద్ర

తిరుపతి, జూలై 30, మనం న్యూస్ : తల్లిదండ్రులు చిన్నపిల్లల కంటి చూపుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అమెరికన్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ రమేష్ చంద్ర అన్నారు. ఆదివారం స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్‌లోని రాస్ బిల్డింగ్ ఎదురుగా అమెరికన్ ఐ హాస్పిటల్ ను స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి నగర మేయర్ డాక్టర్ శిరీషలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ చిన్నపిల్లల్లో కంటి చూపు లోపాలను ముందే గుర్తిస్తే వైద్యానికి సులువుగా ఉంటుందని అలాగే పిల్లల భవిష్యత్తుకు ఇటువంటి ఇబ్బందులు ఉండవని టు ఫాస్ట్ టెల్ నాలెడ్జితో ప్రత్యేక నిపుణులైన డాక్టర్లచే వైద్య సేవలు అందించిన ఉన్నామని తెలిపారు. అలాగే హాస్పిటల్లోని వసతులు 25 రూములలో కార్పొరేట్ వైద్యం ను తెల్ల రేషన్ కార్డు ఆరోగ్య కార్డు ఉన్న వారికి ఉచితంగా అందించడం మా సంస్థ ముందుందని తెలిపారు. అత్యాధునిక పరికరాలతో నాణ్యమైన వైద్యాన్ని ప్రజలకు 50 శాతం ఉచితంగా వైద్యాన్ని అందించేందుకు ఈ సమస్త ఉభయ రాష్ట్రాలలో 22 బ్రాంచీలను చేపట్టిందని అందులో 18వ బ్రాంచి నేడు తిరుపతిలో ప్రారంభించామని నాలుగు బ్రాంచ్ లు పలుచోటల్లో ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

- కార్మిక కర్షక రైతు రాష్ట్ర సదస్సు పిలుపు

శ్రీకాళహస్తి, జూలై 30, మనం న్యూస్ : రాజధాని విజయవాడలో ఆదివారం సిద్ధార్థ కాలేజీ ఆడిటోరియంలో జరిగిన కార్మిక కర్షక రైతు రాష్ట్ర సదస్సులో (టి యు సి సి) ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాలేటి రామచంద్ర పాల్గొన్నారు. ఆ సదస్సులో ఆయన మాట్లాడుతూ ...140 కోట్ల ప్రజానీకానికి ఆహార భద్రతను

సమకూర్చడమే కాక పరిశ్రమ రంగానికి అవసరమైన పత్తి పొగాకు చెరుకు మున్నగు వాణిజ్య పంటలులతో పాటు ఆహార ఉత్పత్తులను సమకూరుస్తున్నాం అని, భారత రైతాంగానికి సామాజిక న్యాయం జర గడం లేదనీ అన్నారు. మణిపూర్లో జరుగుతున్నటువంటి మారణ హోమా నికి ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని కార్మిక కర్షక రైతు రాష్ట్ర సదస్సులో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రైతు సంఘ నాయకులు జాతీయ కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని తండ్రి బిడ్డలకు తీవ్ర గాయాలు

- తండ్రి పరిస్థితి ఆందోళనకరం

మదనపల్లి క్రైమ్, జూలై 30, మనం న్యూస్ : ఆర్టీసీ బస్సు బైకును ఢీకొన్న సంఘటనలో తండ్రి బిడ్డలు తీవ్రంగా గాయపడ్డారు. ఇందుకు సంబంధించి ములకలచెరువు ఎస్ఐ గాయత్రి కథనం మేరకు.. మండలంలోని బురకాయలకోట పంచాయతీ, దాసిరెడ్డిగారి పల్లికి చెందిన శ్రీనివాసులు (42), బురకాయలకోట హాస్టల్లో చదువుతున్న తన ఇద్దరు పిల్లలు హరీష్(15), తేజశ్రీ(13)లను శనివారం వెళ్లి పలకరించాడు. శని ఆదివారాలు సెలవులు కావడంతో పిల్లల కోరిక మేరకు ఇద్దరినీ తన బైక్ లో కూర్చోబెట్టుకుని ఇంటికి తీసుకెళుతుండగా, మార్గమధ్యం లోని బురకాయలకోట పెట్రోల్ బంకు వద్ద వీరు ప్రయాణిస్తున్న బైకును ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ

ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రోడ్డుపై అపస్మారక స్థితిలో పడి ఉన్న ముగ్గురిని స్థానికులు గమనించి 108 వాహన ములో హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభా గం వైద్యులు వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. శ్రీనివాసులు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై మొలకలచెరువు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గాయత్రి తెలిపారు.

గ్రామస్థాయి కార్యాలయాల్లో రికార్డ్స్ పక్కాగా వుండాలి

- జగనన్నకు చెబుదాం 1902 , స్పందన వినతులు అర్థవంత పరిష్కారం చూపాలి
- జిల్లా ప్రత్యేక అధికారి జే. శ్యామలరావు



తిరుపతిటౌన్, జూలై 30, మనం న్యూస్: గ్రామస్థాయి ప్రభుత్వ కార్యాలయాలయిన సచివాలయాలు, ఆర్ బి కే , విలేజ్ హెల్త్ సెంటర్ , అంగన్ వాడి కేంద్రాల్లో రికార్డులు ఆన్‌లైన్ డాటాతో పాటు , మాన్యువల్ గా రికార్డులు అందుబాటులో వుండాలి, ఆన్ లైన్‌తో ట్యాలి కావాలని ఉన్నతవిద్య ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు జిల్లా ప్రత్యేక అధికారి జే. శ్యామల రావు అన్నారు. ఆదివారం మధ్యాహ్నం తిరుపతి రూరల్ తనపల్లి సచివాలయం, ఆర్‌బికే, విలేజ్ హెల్త్ సెంటర్, ఆంగన్ వాడి కేంద్రం, ఓటేరు జిల్లా పరిషత్ హై స్కూల్ నాడు నేడు పనులు పరిశీలించి జిల్లా కలెక్టరేట్ నందు ఎస్ పి పి. పరమేశ్వర రెడ్డి, జేసి డి కె బాలాజీ లతో కలసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రత్యేక అధికారి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం 1902 , స్పందన వినతులు అర్థవంత పరిష్కారం చూపాలని , రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా సమీక్ష నిర్వహిస్తున్నారని, పెండింగ్ లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. పవర్ పాయింట్ ద్వారా పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల వారీ గా పరిష్కారం, రీ ఓపెన్ అయిన వినతులు వాటి పరిస్థితిని వివరిం చారు. రీ ఓపెన్ అయిన వినతులు అధికారులు సంబంధిత వ్యక్తుల వద్దకు వెళ్లి పరిష్కార పరిస్థితి చేయడానికి వీలు వుంటుందా లేదా అర్థమ య్యేలా, వివరించి సంతృప్తి చెందేలా చూడాలని అన్నారు. పంచాయితీ రాజ్, పోలీస్, పౌరసరఫరాలు, విద్యుత్ శాఖలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా అధికారులు తప్పనిసరి తమ శాఖల పై తరచూ సమీక్ష జరపాలి, ఎప్పటి కప్పుడు తగు సూచనలు చేసి ల్యాప్ సరిదిద్దాలి అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం జిల్లాలో నిర్వహణ బాగుంది అన్నారు.



తిరుపతి రూరల్ తనపల్లి సచివాలయం పర్యటనలో ప్రభుత్వ పథకాల అర్హుల అనర్హుల జాబితా పరిశీలించారు. జగనన్న సురక్ష లో పరిష్కరిం చిన అంశాలు, అందించిన ధృవ పత్రాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది యూనిఫారం తో హాజరు కావాలని, మీ జాబ్ కు సంబంధించి ప్రతి విషయంపై అవగాహన వుండాలి, అందుకు సంబం ధించి మాన్యువల్ రికార్డు కూడా వుండాలని సూచించారు. గ్రామాల్లో త్రాగునీటి పరిస్థితి, వాటర్ ట్యాంక్ ల క్లీనింగ్ పై అడిగి తెలుసుకున్నారు. ఎం పి డి ఓ వెంకట నారాయణ, డి ఎల్ డి ఓ లు సుశీల దేవి, ఆదిశేష రెడ్డి, డి పి ఓ రాజశేఖర్ రెడ్డి , వైస్ ఎం పి పి మాధవ రెడ్డి పర్యటనలో పాల్గొన్నారు.ఆర్ బి కే పర్యటనలో కియోస్క్ పనితీరు, రైతులకు ఇస్తున్న సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, మందులు ఆన్ లైన్ రికార్డుల మేరకు మా న్యువల్ రికార్డుల్లో నమోదు వుండాలని, తేడా వుందని గుర్తించి ఇచ్చింది నిజమైనా రికార్డులు పక్కాగా వుండాలని సరిచేయాలని మరో సారి తనిఖీలో పక్కాగా వుండాలి అని వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద రావుకి సూచించారు. విలేజ్ హెల్త్ సెంటర్ పర్యటనలో అందుబాటులో ఉన్న మందులు, వైద్య సేవలు, టెలీ మెడిసిన్ 14416 అందిన రోజువారీ కాల్స్ రికార్డు వారికిచ్చిన వైద్య సలహాలు , ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డి పి ఎం డా. శ్రీనివాస రావు, డా. నీలిమ, డా. ఉషశ్రీ సిబ్బంది వున్నారు.ఆంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించి అందుతున్న బాలామృతం, గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికా హార వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐ సి డి ఎస్ ,పిడి జయలక్ష్మి , సిబ్బంది పర్యటన లో వున్నారు.ఓటేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న నాడు నేడు పనులు, పాత మరుగుదొడ్లు, ప్రస్తుతం నిర్మిస్తున్న మరుగుదొడ్లు పరిశీలించారు. 260 మంది పిల్లలు చదువు తున్నారు, 16 మంది డ్రాపౌట్స్ వున్నారు, చర్యలు తీసుకుని చేర్పించాలి అన్నారు. హెడ్ మాస్టర్ జమున పర్యటనలో వున్నారు.కలెక్టరేట్ సమీక్షలో ఆర్ డి ఓ లు కనక నరసా రెడ్డి, కిరణ్ కుమార్, రామారావు, చంద్రముని , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

టిడిపి నేత అనారోగ్యంతో మృతి

రామకుప్పం, జూలై 30, మనం న్యూస్ : రామకుప్పం మండలం బంధార్లపల్లి గ్రామపంచాయితీ బీరుగుండ్లపల్లి గ్రామానికి చెందిన టి. డి. పి నేత వెంకటప్ప ఆదివారం అనారోగ్యంతోమృతి చెందారు ఈయన టి డి. పి ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీ అభిమానిగా ఉంటూ పార్టీకి ఎంతో కృషి చేశారాని పార్టీ నాయకులు తెలియజేశారు టి. డి. పి నేతలు ఈయన మృతిదేహానికి నివాళర్పించి బాధిత కుటు ంబ సభ్యులకుప్రగాఢ సానుభూతి తెలియ జేసి 10 వేలు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో మండల టి.డి.పి అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షుడు మునస్వామి ఏ.ఎం.సి మాజీ ఉపాధ్యాక్షుడు గంట్లగౌడు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షుడు జయశంకర్ తెలుగు యువత అధ్యక్షుడు విశ్వనాథ్ సత్య పంచాయితీ టి డి. పి క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

సోనూసూద్ పుట్టినరోజు సందర్భంగా త్రీడి మ్యాజికల్ ఆర్ట్

కుప్పం, జూలై 30, మనం న్యూస్ : కుప్పం కళాకారుడు పురుషోత్తం (పూరీ అర్ట్) రియల్ హీరో సోనూసూద్ పుట్టిన రోజు సందర్భంగా త్రీడి మ్యాజికల్ ఆర్ట్ వేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అద్భుతం మైన చిత్రం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

వినాయక స్వామి వారి నిత్య అన్నదానానికి లక్ష రూపాయలు విరాళం

కాణిపాకం, జూలై 30, మనం న్యూస్ : శ్రీ స్వామి వారి దేవ స్థానం నిత్య అన్నదానికి విరాళం 1,00,116/- రూపాయలు, దాత - శ్రీ అచ్యుతా ప్రభు గారు, బాలాజీ నగర్ తిరుమల వాస్తవ్యు లు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, తదితరులు ఉన్నారు.

మూసివేత దిశగా బి కొత్తకోట మార్కెట్ యార్డ్

మదనపల్లి, జూలై 30, మనం న్యూస్: బి.కొత్తకోట మార్కెట్ యార్డ్ రోజురోజుకు మూసివేతకె అధికారులు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది బి.కొత్తకోటలో మార్కెట్ యార్డ్ కు 9.45 ఎకరాల భూమి ఉంది ఇక్కడి ప్రజలు అధికంగా టమాటా పంటను పండిస్తారు కానీ ఇక్కడ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గతిలేక పండించే పంటను మదనపల్లి, మొలకలచెరువు, కర్ణాటకలోని కోలార్ మార్కెట్ కు తరలి స్తున్నారు. అధికారులు ఇక్కడ కనీస సౌకర్యాలు,బహిరంగ వేలం సమయపాలన లేనందుకు రైతులు ఇక్కడకు రావడానికి మొగ్గు చూపడం లేదు. పేరుకే బి.కొత్తకోట మార్కెట్ యార్డ్ అంగల్లులో మార్కెట్ను కొనసాగిస్తున్నారు. మార్కెట్ యార్డ్ ఆర్జేడీ స్పందించి బహిరంగ వేలంపాట నిర్వహించేందుకు ఒక అధికారిని నియమించి విద్యుత్ సౌకర్యం కల్పించాలని రైతులు కోరుతున్నారు.

లారీ ద్విచక్ర వాహనం ఢీ దంపతులకు తీవ్ర గాయాలు

మదనపల్లి, జూలై 30, మనం న్యూస్: గుర్రంకొండ చెర్లోపల్లిలో వెలసిన రెడ్డమ్మ కొండకు అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులను ఆదివారం లారీ ఢీకొనడంతో దంపతులు తీవ్రంగాగాయప డ్డారు. ఆదివారం జరిగిన ఘటనపై ఎస్ఐ దిలీప్ కుమార్ కథనం..చిత్తూరు జిల్లా సోమల మండలం, పెద్ద ఉప్పరపల్లి పంచాయతీ, నాగిళ్లవా రిపల్లెకు చెందిన దంపతులు గుత్త రెడ్డిశేఖర్ నాయుడు (35), అతని భార్య లక్ష్మీప్రసన్న (25) రెడ్డమ్మ కొండకు వచ్చి అమ్మవారిని దర్శించు కున్నారు.తిరుగు ప్రయాణంలో మార్గమధ్యంలోని చిట్టిబో యినపల్లి వద్ద లారీ బైకును ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయప డ్డారు.108లో వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు

విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

- 50 మంది కంటి రోగులకు శస్త్ర చికిత్సకు ఎంపిక

కుప్పం, జూలై 30, మనం న్యూస్ : సాయి మాత సేవ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో బెంగ ళూరు శంకర కంటి ఆసుపత్రి వారిచే ఆదివా రం స్థానిక ప్రభుత్వ బాలుర హై స్కూల్ నందు ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించబడింది ఈ శిబిరానికి దాదాపు 180 మం ది కంటి రోగులను పరీక్షలు నిర్వహించి 58 మంది కి కంటి చికిత్స లు బెంగుళూరులో సోమవారం నిర్వహిస్తారుఈ కంటి శిబిరానికి వైద్య బృదం మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏ రాజకీయ పార్టీ ఐనా ఎమ్మెల్యే టికెట్ ఇస్తే పోటీ చేస్తా

- డాలర్ గ్రూప్ 10వ వార్షికోత్సవం
- డాలర్ దివాకర్ రెడ్డి

చంద్రగిరి, జూలై 30, మనం న్యూస్ : ఏ రాజకీయ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇస్తే నేను పోటీ చేస్తానని అన్నారు. ఆదివారం చంద్రగిరి పూతల పట్టు నాయుడుపేట జాతీయ హైవే పక్కన కోట ఎదురుగా ఆవరణంలో డాలర్ గ్రూప్ 10వ వార్షికోత్సవం డాలర్ గ్రూప్ చైర్మన్ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ వార్షికోత్సవంలో సాంస్కృతిక, జబర్దస్త్ యాంకర్లు తో కామెడీ షోలు ప్రజలకు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయ సిబ్బంది, మార్కెటింగ్ సిబ్బంది, డ్రైవర్లకు ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. గత పది సంవత్సరాలుగా డాలర్ గ్రూప్ చిత్తూరు, తిరుపతి జిలాలో డాలర్ గ్రూప్ వెంచర్ల వేసి, రెవెన్యూ, ఆర్డీవో ,కలెక్టర్ కార్యాలయ అధికారులు, తుడా అధికారులు, పోలీసులు, నాయ్యశాఖ కృతజ్ఞతలు తెలుపుతూ, మాకు సహకరించి, సకాలంలో కస్టమర్లకు ప్లాట్లు అందించామని వెల్లడించారు. వారందరికీ కూడా కృతజ్ఞతలు తెలిపారు. డాలర్ అంటే ఒక రియల్ ఎస్టేట్ కాదు. డాలర్ నమ్మకం... దివాకర్ అంటే ఒక భరోసా...! సామాజిక కార్యక్రమంలో విద్య, వైద్య, క్రీడలు సహాయం చేయడానికి డాలర్ యూత్ ఎల్లప్పుడు మీ ముందు ఉంటుందని వెల్లడించారు. నేను ఒక సామాన్య కుటుంబంలో పుట్టి పెరిగాను, క్రమశిక్షణ పట్టుదలతో రియల్ ఎస్టేట్ రంగంలో ఎదిగానని తెలిపారు. కష్టాలు, అవమానాలు, ఎన్ని ఒత్తిడిలో వచ్చిన ఈ దివాకర్ రెడ్డి భయపడేది లేదని అన్నారు. కష్టముతో పనిచేసిన దానిని ఇష్టముతో పౌరుషంగా పనిచేస్తానని తెలిపారు. పదిమంది బాగుండాలి నేనేమి చేయగలను ఆలోచించే వాడినని, నాయకుడు అంటే ఒక లీడర్ కాదు... పదిమందిని లీడర్ చేసే వాడే నాయకుడు, నాయకుడంటే. వారసత్వం కాదు అని అన్నారు. యువత ఆలోచన విధానం అలవాట్లు, అభిరుచులు, ఎంచుకునే లక్ష్యాలు ఎప్పటికప్పుడు మారుతున్నాయన్నారు. అధునాతన సాంకేతిక యుగంలో హద్దులేని చెడు అలవాట్లు తీవ్ర గందరగోళానికి యువత గురువుతున్నారన్నారు. యువత గమ్యం, ప్రణాళిక వేసుకుంటే లక్ష్యాన్ని సాధిస్తారని అన్నారు. ఈ క్రమంలో వైకాపా, టిడిపి, బిజెపి నాయకులు, ఖాతాదారులు, అభిమానులు, డాలర్ గ్రూప్ చైర్మన్ దివాకర్ రెడ్డి కు పుష్పగుచ్చాలు ఇచ్చి, దుశ్శాలవతో ఘనంగా సన్మానం చేశారు.

లాడ్జిలలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

మదనపల్లి క్రైమ్, జూలై 30, మనం న్యూస్: మదనపల్లి పట్టణం లోని లాడ్జిలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని టూటౌన్ సిఐ మురళీకృష్ణ హెచ్చరించారు. ఆదివారం మీడి యాతో సీఐ మాట్లాడుతూ. లాడ్జి నిర్వాహకులు ఖచ్చితమైన సమాచారాన్ని తీసుకొని రూములు ఇవ్వాలని తెలిపారు. ఆధార్ కార్డు, ఫో టో, మొబైల్ నెంబర్లను తప్పక నమోదు చేయాలని తెలిపారు. అ ను మానాస్పదంగా కనబడే కొత్త వ్యక్తులు, వచ్చినా, అసాంఘిక కార్యక్ర మాలు చేపట్టే విధంగా ఉన్నట్లు అనుమానం వచ్చినా రూములు ఇ వ్వవద్దని సీఐ నిర్వాహకులను హెచ్చరించారు. నిభందనలు అతి క్రమించి రూములు ఇస్తే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామ న్నారు. ఇక నుంచి రెగ్యులర్ గా రూములు తనిఖీ చేయడం జరుగు తుందని తెలిపారు.

విగ్రహ ప్రతిష్ఠలో మంత్రి

సోమల, జూలై 30, మనం న్యూస్: పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం కరకమందలో శ్రీ చెన్నమల్లయ్య తాత ఆలయ విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు సుధీర్ రెడ్డి సర్పంచ్ రమణ స్థానిక నాయకులు సాంబయ్య, వాసుదేవ కుమార్, సదాశివయ్య, డిసెంబర్ రావు, కృష్ణమూర్తి, గురుశంకర, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

- టూ టౌన్ ఎస్ఐ శోభారాణి

మదనపల్లి క్రైమ్, జూలై 30, మనం న్యూస్ : శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని మదనపల్లి టూ టౌన్ నూతన ఎస్ ఐ శోభారాణి తెలిపారు. ఆదివారం ఆమె బాధ్యతలు స్వీకరణ అనంత రం మీడియాతో మాట్లాడుతూ. గతంలో ఇక్కడ పనిచేస్తు న్న ఎస్ఐ లోకేష్ రెడ్డి తంబళ్ల పల్లికి బదిలీకాగా, తంబళ్లపల్లి పోలీస్ స్టేషన్లో ఎ స్సగా పనిచేస్తున్న శోభారాణి బదిలీపై మదనపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్కు వచ్చారు. మొదట డిఎస్పీ కేశప్పను కలిసిన ఎస్ఐ మీడియా తో మాట్లాడుతూ. అసాంఘిక కార్యకలాపాలు అరికట్టి, శాంతిభద్ర త ల పరిరక్షణకు కృషిచేస్తానన్నారు. జూదం, సారా, అక్రమమద్యం వం టివి అరికట్టేం దుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహ కరించాలని కోరారు.

బాకీ డబ్బులు అడిగిన వ్యక్తిపై దాడి

మదనపల్లి క్రైమ్, జూలై 30, మనం న్యూస్ : తనకు ఇవ్వాల్సిన రూ.250 బాకీ డబ్బులు చెల్లించమని అడిగిన వ్యక్తిపై ప్రత్యర్థి రాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. మదనపల్లిలో ఆదివారం చోటు చేసుకున్న ఘటనపై బాధితుడు ఒకటో పట్టణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేర కు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి బెంగళూరు రోడ్డు, చిప్పిలిలో ఉంటున్న చిప్పిలి విశ్వనాథ రెడ్డి (55)కు, స్థానిక చి త్తూరు బస్టాండ్ కారు బార్డర్ లో ఉంటున్న కారు డ్రైవర్ వహాబ్ కు ఇటీవల రూ.250 అప్పుగా ఇచ్చాడు. ఆ డబ్బు తిరిగి ఇవ్వకుండా వేధిస్తున్నాడు. బాకీ డబ్బులు చెల్లించాలని స్థానిక జడ్జి బంగాళా దగ్గర విశ్వనాథరెడ్డి వహాబ్ ను నిలదీయడంతో ఆగ్రహించిన వహాబ్ విశ్వనాథరెడ్డిపై రాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. గాయ పడిన విశ్వనాథరెడ్డిని స్థానికులు జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. వన్ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మణిపూర్ అల్లర్లపై శాంతియుత ర్యాలీ

శ్రీకాళహస్తి, జూలై 30, మనం న్యూస్ : మణిపూర్ అల్లర్ల పై శ్రీకాళహస్తి పట్టణంలోని అన్ని చర్చిల ఫాస్టర్లు ఆదివారం చర్చిలో అల్లర్లు పూర్తిగా మారాలని ప్రార్థనలు చేశారు. అనంతరం మణిపూర్లో అల్లర్లు సత్వరం రూపుమాపాలని కోరుతూ అందరూ ఫాస్టర్లు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఫాస్టర్లు మాట్లాడుతూ మణిపూర్లో గిరిజనులు పై దాడులు చేస్తున్నారని బిజెపి ప్రభుత్వం మతతత్వ అల్లర్లు ప్రేరేపిస్తుందని ఆరోపించారు . ఇలాంటివి ప్రచార మాధ్యమాల్లో రాకుండా, వాట్సాప్ లో కూడా రాకుండా అక్కడ ఇంటర్నెట్ కూడా లేకుండా చేశారన్నారు . బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్తో కలసి మణిపూర్ లో అల్లర్లు సృష్టిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు . శాంతియుత ర్యాలీ కాసాగార్డెన్ వద్ద ఉన్న లూథరన్ చర్చి నుండి ప్రారంభమై ఆర్టీసీ బస్సు స్టాండ్, బాబుఅ గ్రహారం, నగరివీధి, బజారు వీధి, తేరువీధి, నెహ్రూ వీధి ల్లో సాగింది. కార్యక్రమంలో ఫాస్టర్లు మైకేల్ బాబు, జీవమణి, సుందర్ రాజు, ఆంబ్రోస్, మణిబాబు, తిమోతి, కన్నలి రమేష్, మార్టిన్ బెం జిమెన్, సిపిఎం నాయకులు పుల్లయ్య, జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు షరీఫ్ లతో పాటు పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థి మృతికి ఎవరు కారణం...?

- రాష్ట్ర ప్రభుత్వమా..ఇసుక కాంట్రాక్టరా
- అనుమతి లేకుండా ఇసుక రిచ్ నుంచి నుంచి అక్రమ రవాణా
- పట్టించుకోని రెవెన్యూ,ఇతర శాఖల అధికారులు

తిరుపతి, జూలై 30, మనం న్యూస్: ఇసుక రీచ్ లలో తీసిన గోతుల్లో విద్యార్థి పడి మృతి చెందడానికి కారణము ఎవ్వరు . ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం ఓ నిండు ప్రాణాన్ని తీసింది. దీనికి ప్రభుత్వం సమాధానం చెబుతుందా. అక్రమ రవాణాను పట్టించుకోని అధికారుల ఎవరు బాధ్యత వహిస్తారని స్థానికులు ప్రశ్నలు వేస్తున్నారు.తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం రెడ్డివారి పల్లి సమీపంలోని ఇసుక రీచ్ ల వద్ద ఇసుకను అక్రమంగా తరలించేందుకు తీసిన గోతుల్లో విద్యార్థి ఈతకు వెళ్లి పడిమృతి చెందిన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం రెడ్డివారి పల్లి సమీపంలో ఇసుక రీచ్ లకు అనుమతులు లేకపోవడంతో అక్రమ రవాణాను నిలుపుదల చేయాలని గ్రామస్తులు పలు రాజకీయ పార్టీలు గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నారు. అధికార వైసిపి కూడా స్థానిక గ్రామస్తులతో కలిసి ఆందోళన చేశారు. అయితే ఈ అక్రమ రవాణాను అధికారులు పట్టించుకో లేదు. ఇసుక అక్రమ రవాణా సాఫీగా జరుగుతుంది. ఇసుకను అక్రమ రవాణాను అడ్డుకున్న వారిపై పోలీసులు కేసులు కూడా నమోదు చేశారు. పోలీసుల బందోబస్తు నడుమ ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది. వాహనాలకు ఇసుక గోతులు తీసి టిప్పర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. పట్టించుకొనే అధికారులు లేరు.

విద్యార్థి మృతి

కర్నూలు జిల్లా డోన్ గ్రామానికి చెందిన కార్తీక్ అనే యువకుడు తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం రామిరెడ్డిపల్లి సమీపంలో ప్రైవేటు కళాశాలలో ఫిజియోథెరపీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం సెలవు కావడంతో స్నేహితులతో కలిసి ఉన్న ఇసుక అక్రమ రవాణా కు తీసిన గోతుల్లో ఈత కొట్టడానికి వెళ్లారు. ఈత కొట్టుతూ నీటిలో మునిగి మృతి చెందడంతో. ఈ మృతికి కారకులు ఎవరు అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఓ వృద్ధ దంపతుల కన్నబిడ్డ ప్రాణాలను తీసింది. తమ కుమారుడు బాగా చదివి మంచి డాక్టర్ కావాలని తల్లిదండ్రుల కోరికలతో జిల్లా కాని జిల్లా వచ్చి చదువుకుంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం ప్రజా ప్రతినిధుల ఆలసత్వంతో ఓ నిండు ప్రాణాలు గాలిలో కలిసాయి. దీనికి ప్రభుత్వం తగిన విధంగా సమాధానం చెప్పాలని స్థానిక ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.

నేటి నుంచి టిడిపి అమర నిరాహార దీక్ష

ఈతకి వెళ్ళిన విద్యార్థి మృతి చెందడంతో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నాని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు . ఈ సందర్భంగా ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని పులివర్తి నాని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిపై విమర్శలు చేస్తే ఊరుకోం

తిరుపతి, జూలై 30, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితుగతులపై శ్వేత పత్రం విడుదల చేయాలనిద డిమాండ్ చేస్తూ అలాగే బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పై విమర్శలు చేస్తే అసలు ఊరుకోమని వైకాపా నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలనిఏపీ రాష్ట్ర నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, కోల ఆనంద్ ,సామంచి శ్రీనివాస్, బీజేపీ అధికార ప్రతినిధిలు డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆదివారం వాళ్లు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం మద్యపాన నిషేధం చేయకుండా రూ.8,500 కోట్లు, ఆర్బిఐ బాండ్లు మీద రూ.2.39 లక్షల కోట్లు, సివిల్ సప్లయ్స్ – రూ.35,000 కోట్లు, నాబార్డు బాండ్లు రూ. 7,992 కోట్లు, కార్పోరేషన్ ల మీద రూ.98,000 కోట్లు, ఉద్యోగుల డీఏల మీద రూ.33,100 కోట్లు తదితరాలు మీద రూ.10.70 లక్షల కోట్లు అప్పులు చేశారా లేదా చిత్తశుద్ధి వుంటే చేసిన అప్పుల మీద ఎంతెంత ఖర్చు చేశారో చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు.వచ్చే ఎన్నికల్లో వైకాపా 151 సీట్లలో ఒక అంకెను జనం తీయడం ఖాయం ఎన్నికలలోపు వైసీపీ నాయకులు బుద్ధిగా మసులుకోవాలని లేదంటే మూడు అంకెల్లో పెద్ద అంకె ప్రజలే తీసేస్తారని హెచ్చరించారు.సిఎం జగన్మోహన్ రెడ్డి కళ్లల్లో ఆనందం కోసమే రాష్ట్ర మంత్రులు బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు డి. పురందేశ్వరిపై విమర్శలు చేస్తున్నారనిపదవుల కొనసాగింపుకే విమర్శలు చేస్తున్నారని,ఆయా శాఖల వివరాలు చెప్పలేని రాష్ట్ర మంత్రులు2019 నుంచి వైకాపా ప్రభుత్వం చేసిన అప్పులు, అరాచకాలు, అక్రమ కేసులపై చర్చకు సిద్ధమా అనివైకాపా ప్రభుత్వం చేసిన రూ.10.70 లక్షల కోట్ల అప్పులపై శ్వేతపత్రం విడుదలకు డిమాండ్ చేస్తున్నామన్నారు కోలా ఆనంద్, బీజేపీ సీనియర్ నేత మాట్లాడుతూవిజయసాయిరెడ్డి తన స్థానాన్ని తిరిగి పొందేందుకే బీజేపీపై విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

క్రీడలతో ఆరోగ్యం, క్రమశిక్షణ

- ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్శర్మ

కర్నూలు, జులై 30, మనం న్యూస్ : మార్షల్ ఆర్స్ట్ లాంటి క్రీడలతో ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం పెరుగుతాయని అందుకే తైక్వాండో, కరాటే లాంటివి సాధన చేయాలని ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్శర్మ సూచించారు. ఆదివారం కర్నూలు సిపిఐ కార్యాలయంలో తైక్వాండో కోచ్ బి.షబ్బీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన క్రీడాకారులకు కలర్ బెల్టుల ప్రదానోత్సవానికి డాక్టర్ శంకర్శర్మ ముఖ్య అతిథిగా హాజరాయ్యరు. ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆరట్స్ లాంటి క్రీడల సాధనతో ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం, ఏకాగ్రత పెరుగు తాయన్నారు. ముఖ్యంగా అమ్మాయి లకు ఈ సమాజంలో ఎదువరుతున్న దురాగాతాలను ఎదుర్కోవడానికి , ధైర్యంగా ప్రశ్నించడానికి ఉపయోగపడుతాయన్నారు. తల్లిదండ్రులు పిల్లలను మార్కులు, మనీ సంపాదనపైనే దృష్టపెట్టకుండా క్రీడలపట్ల ఆసక్తి పెంచాలన్నారు. నిరంతర క్రీడాసాధనతో భవిష్యత్తులో బిపి, షుగర్, గుండె జబ్బులను నివారించవచ్చన్నారు. చైనా , జపాన్ తదితర అభివృద్ధిలో ముందున్న దేశాల కంటే మన దేశంలో యువత ఎక్కువగా ఉన్నారని, వారందరికీ సమాజం పట్ల అంకిత భావం , దేశభక్తి, పెంచడానికి క్రీడలు తోడ్పడుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నగరకార్యదర్శి కె.,రామకృష్ణారెడ్డి, జర్నల్ సర్జన్ డాక్టర్ చిట్టిబాబు, సీనియర్ జర్నలిస్టు పాగుగంటి చంద్రయ్య, తైక్వాండో కోచ్ షబ్బీర్ హుస్సేన్, కోచ్ ఖాజాహుస్సేన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గన్నారు. తైక్వాండో క్రీడాకారుల విన్యాసాలను తిలకించి కోచ్ జి. షబ్బీర్హుస్సేన్ను , క్రీడాకారులను అభినందించారు.

గుండ్ల కట్టమంచి హైస్కూల్లో గెట్ టు గెదర్ కార్యక్రమం

బంగారుపాళ్యం, జూలై 30, మనం న్యూస్: చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం, గుండ్ల కట్టమంచి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989వ సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్నపూర్వ విద్యార్థులు గత 34 సంవత్సరాల తర్వాత ఆదివారం కలుసుకోవడం జరిగింది. 1989వ సంవత్సరంలో అప్పటి పదవ తరగతిలో 110 మంది విద్యార్థులు ఉన్నట్టు తెలుగు టీచర్ చంద్రన్ తెలియజేశారు. అందుబాటులో ఉన్న వారు 80 మందిపూర్వ విద్యార్థులు రావడం జరిగిందని, కొంత మంది టీచర్లను పిలిపించి ఘనంగా సత్కరించినట్లు అప్పటి విద్యార్తి కృష్ణమూర్తి తెలియపరిచారు. ఆదివారం ఫ్రెండ్షిప్ డే కావడంతో అందరూ ఎంతో సంతోషంతో పాత జ్ఞాపకాలను పంచుకోవడం జరిగిందని తెలియజేశారు. అప్పట్లో ఉన్న ఉపాధ్యాయులు 6 మంది, విద్యార్థి విద్యార్థినులు 15 మంది, మొత్తం 21 మంది చనిపోగా, వీరి కోసం రెండు నిమిషాలు మౌనం వహించినట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన ముగ్గురు టీచర్లకు, హెచ్ఎం బేరీనాథ్కు, స్థానిక మాజీ సర్పంచ్, స్కూల్ దాత చంద్రశేఖర్ రెడ్డికి, అటెండర్ సిద్ధయ్యకు ఘనంగా శాలువాలతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా అప్పటి తెలుగు టీచర్ చంద్రన్ మాట్లాడుతూ గత 34 సంవత్సరాల తర్వాత అప్పటి పదవ తరగతి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అక్కడ పూర్వ విద్యార్థులు నరసింహ రెడ్డి, కృష్ణమూర్తి,కరుణాకర్, రవి, సురేంద్ర రెడ్డి,విద్యాసాగర్ రెడ్డి, చిరంజీవి, మహేంద్ర, శ్రీధర్ మాట్లాడుతూ 34 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. అప్పటి విద్యార్తినులు పార్వతి, విజయలక్ష్మి, మాట్లాడుతూ ఇదే తరహాలో ప్రతి సంవత్సరం అందరూ కలుసుకునే విధంగా ఏర్పాట్లు చేసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీచర్లు చంద్రన్,సుబ్రహ్మణ్యం, బాలసుబ్రమణ్యం, అటెండర్ సిద్ధయ్య, అప్పటి స్కూలు విద్యార్థులు, విద్యార్తినులు పాల్గొన్నారు.

రెడ్డెమ్మ కొండ భక్తులకు తీవ్ర గాయాలు

- అమ్మవారిని దర్శించుకుని వెళుతుండగా రోడ్డు ప్రమాదం
- ప్రమాదంలో గాయపడిన దంపతులు

మదనపల్లి క్రైమ్, జూలై 30, మనం న్యూస్: గుర్రంకొండ మండలంలోని చెర్లోపల్లి రెడ్డెమ్మ కొండలో కొలువున్న అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులు తిరుగు ప్రయాణంలో, బైకులో వెళుతూ ఎదురుగా లారిని ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం జరిగిన ఘటనపై గుర్రంకొండ ఎస్ఐ దిలీప్ కుమార్ కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి... చిత్తూరు జిల్లా సోమల మండలం, పెద్ద ఉప్పరపల్లి పంచాయతీ, నాగిళ్లవారిపల్లెకు చెందిన దంపతులు గుత్త రెడ్డిశేఖర్ నాయుడు (35), లక్ష్మీప్రసన్న (25) లకు మూడేళ్లు కిందట వివాహం అయ్యింది. పిల్లల కోసం రెడ్డమ్మ కొండకు వెళ్లి అమ్మవారిని మొక్కుకున్నారు. అనంతరం తిరుగు ప్రయాణంలో మార్గమధ్యంలోని గుర్రంకొండ చిట్టిబోయినపల్లి వద్ద ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో భార్యా భర్తలు ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని స్థానికులు 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు వారికి మెరుగుయినా వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకొంటున్నారు. ఎవరికి ప్రాణ పాయం లేదని డాక్టర్లు తెలిపడంతో, పోలీసులు, బాదితుల కుటుంబికులు ఊపిరి పీల్చుకున్నారు. ఘనపై ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జగన్ పోవాలి.. సీమలో సిరులు పండాలి

- టిడిపి పార్లమెర్లమెంట్ అధ్యక్షులు బి.టి నాయుడు

కర్నూలు జులై 30 మనం న్యూస్ : గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాయల సీమ వెనుకబాటుతనాన్ని నిర్మూలించేందుకు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం రూపకల్పనచేసి కొన్నింటికి టెండర్లను పిలువగా రాష్ట్రంలో 2019లో ముఖ్యమంత్రిగా వై.యస్. జగన్మోహన్రెడ్డి భాధ్యతలు చేపట్టగానే ఒక జి.ఒ.ను తీసుకొని వచ్చి మొత్తం రాయలసీమ ప్రాంతంలోని 102 బ్రెక్టుల పనులను రద్దుచేసి రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయారనీ తెలుగుదేశం పార్టీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు బి.టి.నాయుడు తెలిపారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు శ్రీయుతులు కొట్ల సుజాతమ్మ, కె.యి. ప్రనాకర్, కె.మీనాక్షి నాయుడు, పి.తిక్కారెడ్డి, బి.వి. జయనాగేశ్వరరెడ్డి, ఆకెపోగు ప్రబాకర్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వై. నాగేశ్వరరావు యాదవ్, పి.జి.నర్సింహులు యాదవ్తో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా, మీడియా ప్రతినిధుల సమావేశంలో ఈ అంశాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా వారు రాయలసీమ ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ సీమ ప్రాజెక్టుల కోసం టిడిపి ప్రభుత్వం హయాంలో 12,411 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే వై.సి.పి. ఖర్చుచేసింది 2011 కోట్లు మాత్రమేననీ తెలిపారు. ఎడారిలా ఉన్న రాయలసీమ ప్రాంతాన్ని సక్యశ్యామలం చేసేందుకు, తీవ్ర నీటిఎద్దడి తీర్చడానికి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీ. శే.. శ్రీ నందమూరి తారక రామారావు గారు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులను తీసుకొని వచ్చారనీ గుర్తు చేశారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం తెలుగు దేశం ప్రభుత్వం 2014-19లో రూ. 68,293 కోట్లు ఖర్చుచేస్తే వై.సి.పి. ప్రభుత్వం కేవలం 22,165 కోట్లు మాత్రమే ఖర్చుచేసిందన్నారు. రాష్ట్ర బడ్జెట్లో 9.63 శాతం నిధులు టిడిపి ఖర్చుచేస్తే వై.సి.పి. కేవలం 2.35%

నిధులు ఖర్చుపెట్టింది. ఈ నిధులు కూడా కేవలం తమకు కావలసిన కాంట్రాక్టు సంస్థలకు దోచిపెట్టారు. సాగునీటి ప్రాజెక్టుల ప్రాధాన్యత గురించి జగన్ కు తెలియదని అన్నారు. టిడిపి హయాంలో రాయలసీమ నాలుగు జిల్లాలో 2014-19లో రూ.8,291 కోట్లు ఖర్చు.. 2019-23లో వై.సి.పి ప్రభుత్వం కేవలం రూ.2,011 కోట్లు మాత్రమే. రాయలసీమకు ఇంత తక్కువగా ఖర్చుచేసిన జగన్ సీమద్రోహులా కాదా? సీమ వాసి అయిన మీకు సీమ వాసుసుల నీటి కష్టాలు తీర్చాల్సిన భాధ్యత ఉందా! లేదా? అని నిలదీశారు.

తెలుగుగంగ : రాయలసీమకు సాగునీటిని అందించే అతి ముఖ్యమైన తెలుగు గంగ ప్రాజెక్టు నిర్మాణానికి టిడిపి ప్రభుత్వం 2014-19లో రూ. 504 కోట్లు ఖర్చు పెడితే జగన్ ప్రభుత్వం కేవలం రూ. 838 మాత్రమే ఖర్చుప పెట్టింది. 2020 నాటికి పూర్తిచేస్తామని ఇంతవరకు అతీగతి లేదు.

హంద్రీనీవా : టిడిపి ప్రభుత్వంలో పెట్టిన ఖర్చు రూ. 4,182 కోట్లు వై.సి.పి. ప్రభుత్వం చేసిన ఖర్చు రూ. 515 కొట్లు టిడిపి హయాంలో పేజ్ 1 కింద 84% పనులు జరిగితే పేజ్ 2లో 75 శాతం పనులు జరిగాయి. గొల్లపల్లి రిజర్వాయర్కు నీటిని తరలించబట్టే అనం తపురం జిల్లాకు కియా పరిశ్రమ వచ్చింది. మారాల ప్రాజెక్టు పూర్తి చేసి చిత్తూరు జిల్లా కుప్పం, రామకుప్పం వరకు నీటిని తరలించాము. కడప జిల్లా గండికోట ప్రాజెక్టు కోసం భూ సేకరణ చేసి, పులివెందులకు నీళ్లు ఇచ్చాం ఇది తెలుగుదేశం ప్రభుత్వం రాయలసీమకు చేసిన గొప్ప మేలు గా వారు పేర్కొన్నారు.

- నగరి పేజ్ 1, పేజీ 2 టిడిపి ప్రభుత్వం హయాంలో రూ. 1546 కోట్లు ఖర్చుపెడితే వై.సి.పి. ప్రభుత్వం రూ.443.43 కోట్లు ఖర్చు పెట్టింది. ప్రాజెక్టులలోని ఇసుక, కాలువల్లోని మట్టిని అమ్ముకుంటు న్నారు. పాలకుల ఇసుక దోపిడికీ అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే 60 మంది జలసమాది అయ్యారు. టిడిపి భాదితుల్లి పరమార్శించి యన్. టి.ఆర్. ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తే వై.సి.పి. ప్రభుత్వం ఇంతవరకు వారి ముఖం కూడా చూడలేదు, రాయలసీమ డెవలప్మెంట్ మిటిగేషన్ డెవలప్మెంట్ ప్రాజెక్టు క్రియేట్చేసి 23 ప్రాజెక్టులకు రూ. 35 వేల కోట్లకు టెండర్లు పిలిచారు. ఈ వ్యవహారం అంతా పెద్ద దోపిడి. జగన్ ప్రభుత్వం 102 ప్రాజెక్టుల పనులు అపేసి కాంటాక్టు సంస్థలకు బ్యాంక్ గ్యారంటీలు వెనక్కు ఇచ్చేశారనీ తెలియజేశారు. గతంలో వారి తండ్రి వై.యస్. రాజశేఖరరెడ్డి జలయజ్ఞం పేరుతో సుమారు 5 వేల కోట్ల మేరకు అవినీతికి పాల్పడినట్లు దర్యాప్తు సంస్థలు వెల్లడించాయనీ, ఈ సందర్భంగా గుర్తుచేశారు. జగన్ నీటిపారుదల ప్రాజెక్టుల పట్ల అనుసరించుచున్న నిర్లక్ష్యాన్ని ప్రజలకు వివరించేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో 10 రోజుల పాటు సాగునీటి ప్రాజెక్టుల సందర్శనా కార్యక్రమాన్ని చేపట్టను న్నారనీ, ఈ కార్యక్రమం 223 ఆగస్టు 1వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లానుండి ప్రారంభించనున్నారని తెలిపారు.

ప్రాజెక్టుల సందర్శనకు వచ్చే అర్హత చంద్రబాబుకు లేదు : లబ్బి

- 32 వేల ఎకరాల కు సాగునీరు,1650 నీటిముంపు ఉద్యోగాలు మా హయాంలోనే ఇచ్చాము
- కేవలం రాయలసీమ ప్రాజెక్టులు అడ్డుకునే దురుద్దేశమే నీ ప్రాజెక్టుల సందర్శన చంద్రబాబు
- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి
- శ్రీ కొలను భారతి సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు
- వైసిపి సీనియర్ నాయకులు , మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి దంపతులు

నందికొట్కూరు ప్రతినిధి, జులై 30,(మనం న్యూస్) : వ్యవసాయ మే దండగ అన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రాజెక్టుల సందర్శనకు వచ్చే అర్హత లేదని మాజీ ఎమ్మెల్యే , వైకాపా సీనియర్ నాయకులు లబ్బి వెంకటస్వామి విమర్శించారు. నంది కొట్కూరు నియోజకవర్గంలోని కొత్తపల్లి మండలంలో వెలిసిన శ్రీ కొలను భారతి సరస్వతి దేవి అమ్మవారికి వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి దంపతులు శ్రీ సరస్వతి దేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ సరస్వతి దేవి దేవి ఆలయం చేరుకోగానే ఆలయ పురోహితులు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి ప్రత్యేక పూజా కార్యక్రమం పాల్గొని అమ్మవారికి పట్టుచీర ఒడిబియ్యము సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు ఆలయ పూజారులు అమ్మవారి పూలమాలతో దుశ్శాలువతో సన్మానించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో నందికొట్కూరు నియోజకవర్గ ప్రజలు రైతులు అందరూ సుఖ సంతో షాలతో వర్ధిల్లాలని శ్రీ సరస్వతి దేవి అమ్మవారిని వేడుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి అన్నారు. అమ్మవారి ఆశీస్సులకోసము, నన్ను ఆదరించిన నియోజకవర్గ ప్రజల యొక్క సంక్షేమం బాగుండాలని సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజల నిమిత్తమై రావడం జరిగిం దన్నారు. శ్రీ కొలను భారతి సరస్వతి అమ్మవారి ఆశీస్సులు రైతన్నలకు, రైతు కూలీలకు ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,ముస్లిం మైనార్టీ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో సుఖంగా జీవించేలా వర్ధిల్లెల దీవెనలు ప్రసాదించాలని శ్రీ సరస్వతి దేవి అమ్మ వారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో వ్యవసాయం దండగ అని అన్న చంద్రబాబు మళ్ళీ ప్రాజెక్టుల ను సందర్శించడానికి ఎందుకు వస్తున్నవని ప్రశ్నించారు. మా రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి మల్యాల నుండి రాయలసీమ ప్రాజెక్టు ఏర్పాటు చేసి రైతున్నల కష్టాలు తీర్చారన్నారు. ఈ ప్రాజెక్టుల సందర్శన నీ రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రాజెక్టుల సందర్శన పెట్టుకున్నావని ప్రజలకు, రైతులకు నీ డ్రామాలు తెలుసునన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టులు సందర్శించే హక్కు నీకు లేదన్నారు. ప్రాజెక్టులు పెట్టి రైతన్నల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఆ ఘనత కేవలం దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికే దక్కుతుందని ఆయన అన్నా రు. చంద్రబాబు నాయుడు నీవు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లిఫ్ట్ ద్వారా సాగునీరు అందించిన దాఖలాలు ఎక్కడైనా ఉన్నాయా అని పత్రిక ముఖంగా నేను అడుగుతున్నానన్నారు. మాటిమాటికి ముచ్చు మరి లిఫ్ట్ గురించి ముచ్చుమర్రి లిఫ్ట్ మా హాయంలోనే 95 శాతం పూర్తి చేశాం అని చెప్పుకొని ఐదు శాతం పనులు చేసి గొప్పలు చెప్పుకుంటు న్నారన్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పేరుతో రూ.కోట్లు దోచుకున్నార న్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో దేవుడు నాకిచ్చిన అవకాశం లో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు లిఫ్ట్ ఇరిగేషన్లు తెచ్చి 32 వేల ఎకరాల కు సాగునీరు అందించిన ఘనత వైయస్సార్ కు మాకే చెందుతుందని అన్నారు. జీవో నెంబర్ 98 మహానుభావుడు ఎన్టీఆర్ ఈ ప్రాంత ప్రజల కోసం తెస్తే ఆరోజు ముఖ్యమంత్రిగా ఉన్న నీవు ఒక్కరికన్నా జీవో 98 కింద ఉద్యోగం ఇచ్చావా మేము అధికారంలో ఉన్నప్పుడు 1650 నీటి ముంపు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించి వేల కుటుంబాలను ఆదు కున్నామన్నారు. 1200 మందికి ఇంకా ఇరిగేషన్ లో ఉద్యోగాలు ఇవ్వాలని దమ్ము ధైర్యం ఉంటే చంద్రబాబు నాయుడు నీకుందా, ఇప్పించే ధైర్యం మాండ్ర శివానందరెడ్డి నీకుందా అని ప్రశ్నించారు. మిడుతూరులో టిడిపి నాయకుడు మాండ్ర శివానందరెడ్డి మిడుతూరు కి నా సొంత డబ్బులతో లిఫ్టు పెట్టి రైతులకు సాగునీరు అందిస్తామని చెప్పారని మరి అలాంటి మాటలు చెప్పి రైతులను నియోజకవర్గ ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నారన్నారు. ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టడానికి కల్ల బొల్లి మాటలు చెప్తే వినే పరిస్థితిలో నియోజకవర్గ ప్రజలు లేరన్నారు. రాయలసీమకు అన్యాయం చేయడానికి వచ్చే చంద్ర బాబుకు ప్రజలే ఓటుతో బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండలం వైసీపీ నాయకులు ,ఆయా గ్రామాల వైసీపీ నాయకులు జడ్పిటిసి సోముల సుధాకర్ రెడ్డి, ఎంపీపీ సుధాకర్ రెడ్డి, కోఆప్షన్ నెంబర్ గౌసు, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా ,ఉపసర్పంచ్ నాగన్న, ఎర్ర మఠం సర్పంచ్ బలాల్ ,మాజీ సర్పంచ్ కృష్ణ ,నాగిరెడ్డి ,లక్ష్మన్న ,శ్రీను ,సర్పంచ్ నారాయణ రెడ్డి, మైనార్టీ నాయకులు షఫీ, మహబూబ్ బాషా, నాగ ఎల్లయ్య ,శ్రీనివాసరెడ్డి ,లక్ష్మన్న ,మున్నా ,తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీకి సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి
- 3500 కోట్ల బకాయిలు చెల్లించాలి
- సేవ్ ఆర్టీసీ పేరుతో సిపిఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం జూలై 30 (మనంప్రతినిధి): సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సేవ్ ఆర్టీసీ పేరుతో కొత్తగూడెం శేషగిరి భవన్లో సిపి ఐ సిపిఎం వామపక్ష కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్ కె సాబీర్ పాష మా ట్లాడుతూ, ప్రభుత్వ రంగంలో ప్రజలకు సేవ చేస్తూ ప్రజాదరణ పొందిన సంస్థగా పేరుగాంచిన ఆర్టీసీ ని పాలక ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నా రని, తెలంగాణ ఏర్పడక ముందు 56 వేల మంది కార్మికులు ఉండగా నేడు ఆ సంఖ్య 44 వేలకు తగ్గిందని ఆర్టీసీలో, 15 వేల ఖాళీలు ఉండగా ఏ ఒక్కరిని కూడా రిక్రూట్ చేయలేదని వివిధ కారణాలతో చనిపోయిన ఉద్యోగుల పిల్లలు 1200 మందికి ఉద్యోగాలు ఇవ్వలేదని, 3500 కోట్లు ఆర్టీసీకి, ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వకుండా, మొత్తం ఆర్టీసీని అస్తవ్యస్తం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. బస్సుల సంఖ్యను కూ డా గురించి ప్రైవేట్ బస్సులకు అవకాశం కల్పించటం దారుణమని, ఆర్టీ సీ లక్ష కోట్ల ఆస్తితో తెలంగాణ ప్రజలకు భాండాగారంగా ఉందని దీన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని పేర్కొన్నారు. ఆర్టీ సీ సమ్మె కాలంలో సీఎం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని లేకుంటే సేవ్ ఆర్టిసి పేరుతో కమ్యూనిస్టు పార్టీలు ట్రేడ్ యూనియన్లు, ప్ర జా సంఘాలను కూడగట్టి రాష్ట్రవ్యాపిత ఉద్యమాలకు కార్యాచరణ చేస్తా మని ప్రకటించారు.సిపిఐ ఎంఎల్ ప్రజాబండ జిల్లా కార్యదర్శి కెచ్చల రంగయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ చీఫ్ అడ్వైజర్ దమ్మాలపేట శేషయ్య సిపిఎం న్యూ డెమోక్రసీ జిల్లా నాయ కులు లిక్కి బాలరాజు, కందగట్ల సురేందర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో సకల జనుల సమ్మెతో ఆర్టీసీ, సింగరేణి, అసంఘటిత, సంఘటిత రంగాల కార్మికులు సాగించిన వీరోచితమైన పాత్ర మరువలేని దని చెప్పారు. కార్మికుల కళ్ళల్లో నీళ్లు వస్తే, వాటిని చేతులతో తుడిచేస్తా మని, కాలికి ముల్లు గుచ్చుకుంటే అంటితో పీకేస్తామని కార్మికులను ఉ ద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని బంగారు తెలంగాణలో కార్మిక కర్షకులు అన్ని రకాల హక్కులతో ఉంటారని చెప్పిన మాటలునీటి మూటలుగా మారిపోవడం దుర్మార్గమని, దుయ్యబట్టారు. తెలం గాణ వస్తే సమ్మెలు, ధర్నాలు, ఉండవని కాంట్రాక్టు కార్మికులు కూడా ఉండర ని, అంతా పర్మనెంట్ అవుతారని కొత్త పరిశ్రమలు కొత్త ఉద్యోగాలు వస్తాయని చెప్పిన మాటలు ఎండమావులుగా, నీటి మీద రాతలుగా మారిపోయాయని, తెలంగాణ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని ప్రభుత్వ రంగ సంస్థలైన ఆర్టీసీని ప్రైవేటుపరం చేయాలని చూస్తే తీవ్ర ప్రతిఘటన ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల భాస్కర్ అధ్యక్షత వహించారు. సిపిఐ జిల్లా నాయకులు వై శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, జి వీరస్వామి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయ కులు కే నాగభూషణం, సింగ్, సిపిఐ సిపిఎం ప్రజాసంఘాల నాయకులు కే రత్నకుమారి, మణి, మోత్కూరి మల్లికార్జున్, ఏఐటి యుసి నాయకులు వంగ వెంకట్, బోయిన విజయ్, గోనే సురేష్, గోనెల రమేష్, నాగయ్య, కే రామ్మోహన్రావు, వైస్ ఎంపీపీ మల్లికార్జునరావు, జరుపుల ఉపేందర్, హరికృష్ణ, ధనలక్ష్మి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణం కోసం మేఘారెడ్డి రూ. 1లక్షా 50వేల విరాళం

వనపర్తి ప్రతినిధి, జులై 30 (మనం న్యూస్) : వనపర్తి ముద్దు బిడ్డ, నియోజకవర్గ నాయకులు, పెద్దమందడి ఎంపిపి తూడి మేఘా రెడ్డి ఖిల్లాఘణపురం మండలం మల్కాపూర్ గ్రామంలో శివాలయం నిర్మాణం కోసం రూ. 1లక్షా 50వేల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యు లకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తూడి మేఘారెడ్డిని అభినందించారు. శివాలయం నిర్మాణం కోసం ఆర్థిక సా యం చేయాలని గ్రామస్తులు తూడి మేఘారెడ్డి అడగడంతో స్పందిం చిన ఆయన రూ. 1లక్షా 50వేలను అందించారు. కార్యక్రమంలో ఘ ణపురం మాజీ జెడ్పిటిసి సభ్యులు కె. రమేష్ గౌడ్, సురేందర్ గౌడ్, పోలీపూర్ ఖలీల్, గ్రామ పెద్దలు, ఎంఇఓలు కొండారెడ్డి, మణ్యపురెడ్డి, పిఇటి కొండారెడ్డి, మాజీ సర్పంచు నరేందర్ గౌడ్, గ్రామస్తులు ఉన్నారు.

బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్

వనపర్తి ప్రతినిధి, జులై 30 (మనం న్యూస్) : వనపర్తి బిఆర్ ఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్తగా వంగూరు ప్రమోద్ రెడ్డి, వనపర్తి పట్టణ సమన్వయ కర్తగా అరుణ్ ప్రకాష్, సీనియర్ సమన్వ యకర్తగా రాములు యాదవ్లను నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి గడపూ ప్రభుత్వ పథకాలు చేరాలని, ప్రభుత్వ అభివృద్ధిని ప్రజ లకు వివరించాలని మంత్రి వారికి సూచించారు. అలాగే 60ఏళ్లలో జరగని అభివృద్ధి 9ఏళ్లల్లో సిఎం కేసిఆర్ నాయకత్వంలో జరిగిందని ప్రజలకు వివరించాలన్నారు. అన్నీ రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతున్న విషయాన్ని ప్రజలకు చెప్పాలని సూచించారు.

గద్వాల కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన మందకృష్ణ

వనపర్తి ప్రతినిధి, జులై 30 (మనం న్యూస్) : జిల్లా కేంద్రం లోని దళిత వాడలో ఉన్న గద్వాల కృష్ణ కుటుంబాన్ని ఎమ్మార్పీస్ వ్య వస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదివారం పరామర్శించారు. ఇటీవల ఎంఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ మాతృమూ ర్తి గద్వాల సవరమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలు సుకున్న మంద కృష్ణ మాదిగ వారి నివాసానికి విచేచసి సవరమ్మచిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి ప్రగాఢ సంతాపం తెలి పారు. కార్యక్రమంలో మందకృష్ణతోపాటు ఎమ్మార్పీఎస్ సీనియర్ నా యకులు కేశవులు, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకలు గంధం గట్టయ్య, గం ధం నాగరాజు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు, హెల్త్ డిపార్ట్మెంట్ గంధం రత్నయ్య, మహాజన పొలిటికల్ జెఎసి జిల్లా అ ధ్యక్షులు డి. రవి ప్రసాద్ తదితరులు పాల్గొని కృష్ణ కుటుంబానికి సానుభూతి తెలిపారు.

వరద బాధితులకు అండగా నిలిచిన మదర్ ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ

- దుప్పట్లు పాదరక్షణలు దోమతెరలు పంపిణీ

భద్రాచలం,జులై 30(మనం న్యూస్) : భద్రాచలం వరద బాధి తులకు పలు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు అండగా నిలిచి మేము న్నామని భరోసా కల్పిస్తున్నారు. అందులో ప్రధానంగా మదర్, ఎన్జీ వో స్వచ్ఛంద సంస్థ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సహకారంతో భద్రాచలం వరద బాధితులకు సుమారు 500 కుటుంబాలకు దుప్పట్లు దోమతె రలు తో పాటు పాదరక్షలు అందించారు. ఈ సందర్భంగా సంస్థ అ ధ్యక్షులు మాగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీలో సర్వం కోల్పోయిన వరద బాధితులకు ఎంతో కొంత అండగా నిల టాలని ఉద్దేశంతో గుంజి అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో మదర్ ఎన్జీవో ఆధ్వర్యంలో వరద బాధితులకు వస్తువుల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. గతంలో కూడా అనేక సందర్భాలలో పేదలకు అండగా నిలిచిన సందర్భాలు ఉన్నాయని గూర్చి వేశారు. భద్రాచలం ఏజెన్సీలో వరదల వల్ల సర్వం కోల్పోతున్న పేదలకు మరింత మంది స్వచ్ఛంద సేవకులు ముందుకు వచ్చి ఆదుకునేందుకు ప్రయత్నం చేయాలని కోరారు. మదర్ ఎన్జీవో ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా పేదలకు అండగా నిలిచేందుకు ముందుంటామని స్పష్టం చేశారు.

భారత ఒలంపిక్ సంఘంకు కోర్టు షాక్

కర్నూలు, జులై 30, మనం న్యూస్ : భారత హ్యాండ్ బాల్ ఫెడరేషన్, పంజాబ్ హైకోర్టు ద్వారా ఆగస్టు 29 వరకు స్టే లభించింది. కొత్తగా ఏర్పడిన హ్యాండ్ బాల్ అసోసియేషన్ (ఇండియా)కు ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్ (ఐఓఏ) సభ్యత్వం ఇవ్వడం, యూత్ అఫైర్స్ సభ్యత్వం ఇవ్వడంపై ఆక్షేపిస్తూ హెచ్.ఎఫ్.ఐ. కోర్టు ఆశ్రయించగా 29 వరకు హ్యాండ్ వర్క్ యాక్టివిటీస్ని నిలిపివేయాల్సిందిగా న్యాయ మూర్తి ఆర్డర్ ఇచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ హ్యాండ్ బాల్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి సి. శ్రీనివాసులు తెలిపారు.

జావలీన్ను ప్రారంభించిన వైస్ ఛైర్మన్

వనపర్తి ప్రతినిధి, జులై 30 (మనం న్యూస్) : జిల్లా కేం ద్రంలోని డాక్టర్ బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో జిల్లా అథ్లె టిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ ఆదివారం ప్రారంభించారు. వచ్చే నెల 8న జావలిన్ డే సందర్భంగా వరంగల్లో రాష్ట్ర స్థాయి జావలీన్, త్రోబాల్ పోటీ లకు వనపర్తి జిల్లా జట్టును ఎంపిక చేశారు. జిల్లాలోని అన్నీ మండలాల క్రీడాకారులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. కార్యక్ర మంలో నరసింహ, షరీఫ్, అనిమల్ శ్రీకాంత్, తిరుపతి, క్రాం తి, పిఇటిలు, పీడీలు పాల్గొన్నారు.

శాంతి పునరుద్ధరణే తక్షణ కర్తవ్యం

ఇంఫాల్, జూలై 30 : మణిపూర్‌లో దాదాపు మూడు నెలలుగా జాతులమధ్య రావణకాష్ఠంలాగా రగులుతున్న హింసాకాండను అదుపు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రతిపక్ష కూటమి 'ఇండియా'కు చెందిన ఎంపీల బృందం పేర్కొంది. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వహించడం పరిస్థితి పట్ల ఆయన పూర్తి ఉదాసీనతను చాటుతోందంటూ వారు మండిపడ్డారు. రాష్ట్రంలో రెండు రోజుల పాటు పర్యటిస్తున్న విపక్ష ఎంపీల బృందం ఆదివారం ఉదయం మణిపూర్ గవర్నర్ అనసూయ ఉయికీతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో శాంతి, సుహృద్భావాన్ని తిరిగి నెలకొల్పడానికి అత్యవసరంగా బాధిత ప్రజలకు పునరావాసం, జీవనోపాధి కల్పించాలని ఈ సందర్భంగా గవర్నర్‌కు సమర్పించిన వినతిపత్రంలో వారు కోరారు. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కొనసాగుతున్న కాల్పులు, గృహదహనాలను బట్టి దాదాపు మూడు నెలలుగా కొనసాగుతున్న హింసాకాండను అదుపు చేయడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని స్పష్టంగా రుజువు అయిందని వారు ఆ వినతి పత్రంలో తెలిపారు. మూడు నెలలుగా ఇంటర్నెట్ నిషేధాన్ని కొనసాగించడం నిరాధారమైన పుకార్లకు కారణమవుతోందని, వివిధ తెగల పట్ల ప్రస్తుతం ఉన్న అపనమ్మకానికి ఇది మరింత ఆజ్యం పోస్తోందని వారన్నారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వహించడం మణిపూర్ హింస పట్ల ఆయన ఉదాసీనతను చాటుతోందని కూడా వారన్నారు. దాదాపుగా అన్ని వర్గాల ప్రజల్లో ప్రభుత్వాల పట్ల ఆగ్రహం, తమను పరాయి వారిగా చూస్తున్నారన్న భావన ఉందని, దీన్ని వెంటనే తొలగించాల్సిన అవసరం ఉందన్నారు.' అన్ని పటిష్టమైన చర్యలు తీసుకొని రాష్ట్రంలో శాంతి, సామరస్యాన్ని తక్షణం పునరుద్ధరించాలని మేము మిమ్మల్ని వినమ్రంగా కోరుతున్నాం. బాధితులకు న్యాయం చేయడం అనేది దీనికి పునాదిగా ఉండాలి. రాష్ట్రంలో శాంతి, సామరస్యాన్ని పునరుద్ధరించడానికి బాధిత ప్రజలందరికీ ఎలాంటి జాప్యం లేకుండా పునరావాసం, జీవనోపాధి కల్పించడం అవసరం. గత 89 రోజులుగా రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా కుప్పకూలిపోయాయనే విషయాన్ని కేంద్రప్రభుత్వానికి వివరించాలని కూడా మిమ్మల్ని కోరుతున్నాం. దీనివల్ల వారు జోక్యం చేసుకుని రాష్ట్రంలో శాంతి సామరస్యాలను పునరుద్ధరించడానికి వీలవుతుంది' అని ఎంపీలు గవర్నర్‌కు అందజేసిన వినతిపత్రంలో కోరారు. వినతిపత్రంపై బృందంలోని 21 మంది ఎంపీలు సంతకం చేశారు.శనివారం మణిపూర్ చేరుకున్న ఈ బృందం తొలి రోజు క్షణం తీరిక లేకుండా జరిపిన పర్యటనలో ఇంఫాల్, బిష్ణుపూర్ జిల్లాలోని మోయిరంగ్, చుర్చంద్‌పూర్‌లోని పునరావాస కేంద్రాలను సందర్శించి అక్కడ తలదాచుకుంటున్న వందలాది మంది బాధితులను కలిశారు. బాధితుల్లో అటు గిరిజనులతో పాటుగా మెజారిటీ మెయిటీ తెగలకు చెందిన వారు కూడా ఉన్నారు. తాము గవర్నర్‌కు సమర్పించిన వినతిపత్రంలో బాధితులు తమతో పంచుకున్న ఆవేదన, కష్టాలకు సంబంధించిన వివరాలు కూడా ఉన్నాయని ఎంపీలు తెలిపారు. సహాయక శిబిరాల్లో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని, ముఖ్యంగా చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉందని వారు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు. వివిధ సంస్కృతులకు చెందిన విద్యార్థులు అనిశ్చిత భవిష్యత్తును ఎదుర్కొంటున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తన ట్విట్టర్లో ఈ వినతిపత్రం కాపీని పంచుకుంటూ,ఈ విషయంలో ప్రధాని మోడీ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. మణిపూర్ ప్రజల ఆగ్రహం, ఆవేదన, బాధ, దుఃఖం, కన్నీళ్లు ఇవేవీ ప్రధానికి పట్టడం లేదంటూ మండిపడ్డారు.

గవర్నర్‌ను కలిసిన 'ఇండియా' నేతలు

కల్లోలిత మణిపూర్‌లో 'ఇండియా' కూటమి నేతలు ఆదివారం పర్యటించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. దేశంలోని అన్ని పార్టీలు కలిసి మణిపూర్ సమస్యకు శాంతియుత పరిష్కారం కనుగొనాలని కూటమి నేతలు అభిప్రాయపడ్డారు. మణిపూర్లో పర్యటిస్తున్న ఇండియా కూటమి నేతలు ఆదివారం ఉదయం గవర్నర్ అనుసూయ ఉకేను కలిశారు. ఇంఫాల్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయిన 21 మంది ఎంపీలు మెమోరాండం సమర్పించారు. మణిపూర్‌లో శాంతి పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

కశ్మీర్ లోయలోకి తేజస్ యుద్ధ విమానాలు..

జమ్మూ, జూలై 30 : పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ అభివృద్ధి చేసిన తేలికపాటి యుద్ధ విమానం 'తేజస్'. ఈ విమానాలను తాజాగా భారత వైమానిక దళం జమ్మూకశ్మీర్‌కు తరలించింది. పాకిస్థాన్‌తో సరిహద్దు పంచుకుంటున్న కశ్మీర్ లోయలో వీటి అభ్యాసాలను మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకుంది. 'లోయలలో ప్రయాణించడంలో అనుభవం సంపాదించేందుకు, ఇతర ఆపరేషన్ల కోసం తేలికపాటి యుద్ధ విమానం సమూహాన్ని ఫార్వర్డ్ బేస్లకు తరలించాం. ఫైటర్ పైలట్లు అక్కడ విస్తృతంగా ఈ విమానాలను నడపనున్నారని' రక్షణ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ కేంద్రపాలిత ప్రాంతంలో భారత వైమానిక దళం స్థావరాలున్నాయి. చైనా, పాక్లను ఎదుర్కోవడానికి ఈ స్థావరాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. జమ్మూకశ్మీర్‌లోనే కాకుండా లద్దాఖ్‌కు సైతం భారత వైమానిక దళం యుద్ధ విమానాలను తరలిస్తోంది. విదేశీ విమానాలపై ఆధారపడకుండా స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చెందిన తేజస్‌కు వైమానిక దళం ఎంతో ప్రాధాన్యతనిస్తోంది. దశలవారీగా ఈ విమానాలకు సరికొత్త సామర్థ్యాలను జోడిస్తోంది. మొదటి కార్యాచరణ క్లియరెన్స్లో భాగంగా ఐఏఎఫ్ ఇప్పటికే రెండు తేజస్ స్క్వాడ్రన్లను ప్రవేశపెట్టింది. తుది కార్యాచరణ క్లియరెన్స్ వెర్షన్లు 83 'మార్క్ 1ఎ' కోసం ఒప్పందంపై సంతకాలు పూర్తయ్యాయి. మరి కొన్నేళ్లలో అవి అందుబాటులోకి రానున్నాయి. భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) అభివృద్ధి చేస్తున్న 'ఎల్సీఏ మార్క్ 2', 'ఏఎంసీఏ'లపై సైతం వైమానిక దళం దృష్టి సారించింది. ప్రస్తుతం భారత్ అభివృద్ధి చేసిన తేజస్ యుద్ధ విమానాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. ఇవి పాక్, చైనా కలిసి అభివృద్ధి చేసిన జేఎఫ్-17 యుద్ధ విమానాల కంటే మెరుగ్గా ఉన్నట్లు వెల్లడైంది.

కశ్మీర్‌లో సైనికుడి అదృశ్యం..

- ఉగ్రచర్యగా అనుమానం..!

కశ్మీర్, జూలై 30 : సెలవుపై ఇంటికి వచ్చిన ఓ సైనికుడు అదృశ్యమైన ఘటన కశ్మీర్‌లో సంచలనంగా మారింది. గతంలో ఇలానే సెలవుపై వెళ్లిన సైనికులపై ఉగ్రదాడులు జరిగిన ఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సైన్యం అప్రమత్తమై భారీ ఎత్తున గాలింపు చర్యలు చేపట్టింది. రైఫిల్ మ్యాన్ జావెద్ అహ్మద్ వని (25) సెలవుపై కొన్నాళ్ల క్రితం కుల్గాం జిల్లాలోని అస్థాల్ గ్రామంలోని తన ఇంటికి వెళ్లాడు. శనివారం రాత్రి అతడు ఓ కారులో చావల్గాం మార్కెట్‌కు వెళ్లాడు. ఆ తర్వాత అతడు ఇంటికి రాలేదు. అతడు ప్రయాణించిన కారు మాత్రం ఇంటికి మూడు కిలోమీటర్ల దూరంలో దొరికింది. దానిలో రక్తపు మరకలను గుర్తించారు. దీంతో అతడిని ఉగ్రవాదులు కిడ్నాప్ చేసి ఉంటారనే భయాలు మొదలయ్యాయి. ఈ సమాచారం తెలుసుకొన్న సైన్యం వెంటనే భారీ ఎత్తున గాలింపు చర్యలు చేపట్టింది. మరోవైపు జావెద్ కుటుంబ సభ్యులు తమ కుమారుడు కిడ్నాపై ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీంతో వారు ఓ వీడియోను విడుదల చేశారు. అతడిని విడుదల చేయాలని జావెద్ తల్లి కోరారు. 'మమ్మల్ని క్షమించండి. మా కుమారుడిని విడుదల చేయండి. నేను అతడిని తిరిగి సైన్యంలోకి వెళ్లనివ్వను. నా కుమారుడిని విడుదల చేయండి' అంటూ కన్నీటి పర్యంతమైంది. 2018లో సైన్యంలోని 44 రాష్ట్రీయ రైఫిల్స్‌లో పనిచేస్తున్న రైఫిల్ మ్యాన్ ఔరంగజేబు అనే సైనికుడు కూడా సెలవుపై ఇంటికి వచ్చాడు. అప్పట్లో అతడిని హజ్బుల్ ముజాహిద్దీన్ ఉగ్రవాదులు కిడ్నాప్ చేసి హత్య చేశారు. ఈ ఘటన దక్షిణ కశ్మీర్‌లో జరిగింది. ఈ ఘటనకు పాల్పడిన ఉగ్రవాదులను సైన్యం ఆ తర్వాత మట్టుబెట్టింది. అనంతరం రైఫిల్ మ్యాన్ ఔరంగజేబుకు ప్రభుత్వం శౌర్యచక్రను బహూకరించింది

రాష్ట్రపతికి అధికారాల ఐఐఎంల బిల్లు..

న్యూఢిల్లీ, జూలై 30 : దేశంలోని ఇండియన్ ఇనిస్టూట్స్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎంల)పై రాష్ట్రపతికి అధికారాలు కల్పించే నిబంధనల సవరణల బిల్లు వివాదాస్పదం అయింది. ఇందుకోసం ఇప్పటివరకూ ఉన్న చట్టాన్ని సవరించేందుకు కేంద్రం సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ బిల్లులో ఐఐఎంఎస్ల చట్టానికి సంబంధించి పలు సవరణలు తలపెట్టారు. రాష్ట్రపతి ఈ విద్యాసంస్థల పర్యవేక్షకులుగా ఉంటూ, సంస్థల నిర్వహణ మదింపు అధికారాలను కట్టబెట్టేందుకు వీలేర్పడుతుంది. ఆడిటింగ్, దర్యాప్తులకు ఆదేశాలు, నియామకాలు, డైరెక్టర్ల తొలిగింపుల వంటి ఆధిపత్యం అంతా ఇక రాష్ట్రపతి చేతికి అందేలా బిల్లులోని అంశాలను రూపొందించారు. దీనితో ఈ ప్రతిష్టాత్మక బి స్కూళ్ల అటానమీ ప్రమాదంలో పడుతుందని విమర్శలు తలెత్తాయి. గత శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ఐఐఎం యాక్ట్ 2017 సవరణల బిల్లును ప్రవేశపెట్టింది. ఓ వైపు మణిపూర్ హింసాకాండపై ప్రతిపక్షాలు సభలో ప్రభుత్వాన్ని నిలదీస్తున్న దశలోనే ప్రభుత్వం ఈ కీలక బిల్లును తీసుకువచ్చింది. ఈ బిల్లుపై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విమర్శలకు దిగింది. ఈ విద్యాసంస్థలపై ప్రధాన మంత్రి కార్యాలయం (పిఎంఒ) తన ఆధిపత్యం చాటుకోవడానికే ఈ సవరణల బిల్లు తీసుకువచ్చారని పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ స్పందించారు. తమ సైద్ధాంతిక స్వచ్ఛతను ఆపాదించేందుకు పైకి రాష్ట్రపతి పేరు పెట్టి లోలోన తమ ఆధిపత్యం చాటుకుంటారని విమర్శించారు. ఈ బిల్లుతో ఈ సంస్థల అటానమీని లాగేసుకుంటూ వీటికి అధికారాలు లేకుండా చేసి, కేవలం జవాబుదారిని కట్టబెడుతారని పేర్కొన్నారు.

- నేడు అభ్యర్థులను ప్రకటిస్తా: బ్రిజ్ భూషణ్

న్యూఢిల్లీ, జూలై 30 : దేశ వ్యాప్తంగా 25 రెజ్లింగ్ యూనిట్లలో 22 యూనిట్ల మద్దతు తనకు ఉందని భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ చరణ్సింగ్ తెలిపారు. డబ్ల్యూఎఫ్ఐ ఎన్నికకు సమయం దగ్గర పడుతుండటంతో ఢిల్లీలోని ఓ స్టార్ హోటల్లో రెజ్లింగ్ వివిధ రాష్ట్రాల రెజ్లింగ్ సంఘాల నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఎన్నికపై ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తన తరపు అభ్యర్థులను సోమవారం ప్రకటించనున్నట్లు చెప్పారు. లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్.. సమాఖ్య అధ్యక్షుడిగా ఇప్పటికే 12 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మరోసారి ఆయన్ను పోటీకి అనుమతించకూడదని డిమాండ్ చేస్తూ భజరంగ్ పునియా, సాక్షిమాలిక్, వినేష్ ఫొగాట్ తదితర స్టార్ రెజ్లర్లంతా జంతర్మంతర్ వద్ద ఆందోళనకు దిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అతడి అల్లుడు, బిహార్ రెజ్లింగ్ సంఘం అధ్యక్షుడు విశాల్ సింగ్ను బరిలోకి దించుతారని వార్తలు వచ్చాయి. అయితే, డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్ష బాధ్యతలను నిర్వర్తించే అనుభవం తనకు లేదని, అందుకే ఎన్నికల్లో పోటీ చేయబోనని ఆయన ఇదివరకే ప్రకటించారు. ఈ నేపథ్యంలో అధ్యక్ష రేసులో బ్రిజ్ భూషణే ఉంటారో? లేదా? వేరేవాళ్లకు ఈసారి అవకాశం కల్పిస్తారో చూడాలి. కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ, చండీగఢ్ సహా డబ్ల్యూఎఫ్ఐకి 25 గుర్తింపు ఉన్న సంఘాలు ఉన్నాయి. ప్రతి రాష్ట్ర సంఘం ఇద్దరు ప్రతినిధులను పంపవచ్చు. ఇద్దరికీ ఓటు హక్కు ఉంటుంది. అంటే డబ్ల్యూఐఎఫ్ ఎన్నికల్లో మొత్తం 50 ఓట్లు ఉంటాయన్నమాట. సమాఖ్య నిబంధనల ప్రకారం.. రాష్ట్ర సంఘాలు తమ కార్యవర్గాల సభ్యులను మాత్రమే నామినేట్ చేయాలి. మరి అర్హత ఉండి, బ్రిజ్ భూషణ్‌కు సన్నిహితులైన వారు ఎన్నికల్లో నామినేషన్లు వేస్తే ఏం జరుగుతుందో చూడాలి. బ్రిజ్భూషణ్ కొడుకు కరణ్.. రద్దయిన డబ్ల్యూఎఫ్ఐ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్లో ఉపాధ్యక్షుడు. ఉత్తర్ప్రదేశ్ రెజ్లింగ్ సంఘంలో కూడా అతడు ఉన్నాడు. ఇతడు కూడా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హుడే.

దేశంలో మూడేళ్లలో 13లక్షల మహిళలు మిస్సింగ్!

న్యూఢిల్లీ, జూలై 30 : దేశవ్యాప్తంగా మూడేళ్లలో 13లక్షలకు పైగా అమ్మాయిలు, మహిళలు అదృశ్యమైనట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అత్యధికంగా మధ్యప్రదేశ్లో ఈ కేసులు నమోదైనట్లు తెలిపింది. 2019 నుంచి 2021 వరకు మధ్యప్రదేశ్లో సుమారు 2లక్షల మంది ఆచూకీ లేకుండా పోగా.. పశ్చిమ బెంగాల్లోనూ దాదాపు అదే సంఖ్యలో అమ్మాయిలు, మహిళల మిస్సింగ్ కేసులు నమోదైనట్లు పేర్కొంది. దేశవ్యాప్తంగా అదృశ్యమైన వారిలో 10.61 లక్షల మంది 18ఏళ్లకుపైగా ఉన్నవారు ఉండగా. 2.51లక్షల మంది బాలికలు ఉన్నట్లు ఇటీవల పార్లమెంటుకు ఇచ్చిన నివేదికలో కేంద్ర హోంశాఖ తెలిపింది. నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం, మధ్యప్రదేశ్లో మూడేళ్ల కాలంలో 1.60లక్షల మహిళలు, 38వేల మంది బాలికలు అదృశ్యమయ్యారు. పశ్చిమ బెంగాల్లోనూ 1.56లక్షల మంది మహిళలు, 36వేల మంది బాలికలు తప్పిపోయారు. మహారాష్ట్రలో 1.78లక్షల మంది మహిళలు, 13వేల మంది అమ్మాయిల ఆచూకీ లేకుండా పోయినట్లు ఎన్సీఆర్బీ నివేదిక వెల్లడించింది. ఒడిశాలో 70వేల మంది మహిళలు, 16వేల మంది బాలికలు అదృశ్యమైనట్లు తెలిపింది. కేంద్రపాలిత ప్రాంతాల విషయానికొస్తే.. ఢిల్లీలో అత్యధికంగా ఈ మిస్సింగ్ కేసులు నమోదయ్యాయి. ఇక్కడ 61వేల మంది స్త్రీలు, 22వేల మంది బాలికలు తప్పిపోయారు. జమ్మూ కశ్మీర్లో 8617 మంది మహిళలు, 1148 మంది బాలికలు అదృశ్యమైనట్లు ఎన్సీఆర్బీ నివేదిక వెల్లడించింది. ఇక రెండు తెలుగు రాష్ట్రాల్లో గత మూడేళ్లలో 72,767 మంది అదృశ్యం కాగా వీరిలో 56,773 మంది మహిళలు, 15,994 బాలికలు ఉన్నారు.

చిన్నారుల అక్రమ రవాణా.. టాప్-3లో ఆంధ్రప్రదేశ్

మహిళలపై లైంగిక నేరాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమంలోనే ది క్రిమినల్ (సవరణ) చట్టం-2013ను తీసుకువచ్చామని తెలిపింది. ఈ చట్టం ప్రకారం, అత్యాచార కేసుల్లో దర్యాప్తును రెండు నెలల్లో తప్పనిసరిగా పూర్తిచేయడంతోపాటు ఛార్జిషీటు కూడా దాఖలు చేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా మహిళలకు ఆపద సంభవించినప్పుడు తక్షణమే స్పందించేందుకు వీలుగా దేశవ్యాప్తంగా ఒకే నంబర్ (112)ను అందుబాటులోకి తెచ్చామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

ఇక స్మార్ట్ పోలీసింగ్ అండ్ సేఫ్టీ మేనేజిమెంట్లో భాగంగా 'సేఫ్ సిటీ ప్రాజెక్టు'ను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. తొలి విడతలో అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, కోల్కతా, లఖ్నవూ, ముంబయి నగరాలకు వీటిని మంజూరు చేసినట్లు తెలిపింది. అసభ్య కంటెంటుకు సంబంధించిన ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా 'సైబర్క్రైం' రిపోర్టింగ్ పోర్టల్‌ను 2018 సెప్టెంబర్ 20న ప్రారంభించిన విషయం తెలిసిందే.

నీతీశ్ మావాడే..

- కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, జూలై 30 : సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో రాజకీయ వేడి క్రమంగా రాజుకుంటోంది. అధికార భాజపాపై సంయుక్తంగా పోరాడేందుకు ప్రధాన విపక్షాలన్నీ కలిసి 'ఇండియా' కూటమి ఏర్పాటు చేసిన వేళ.. కేంద్రమంత్రి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధినేత రామ్దాస్ అథవాలే చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఇండియా కూటమిలో విపక్షాలను ఏకతాటిపైకి తీసురావడంలో కీలక పాత్ర పోషించిన బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్కుమార్ తమవాడేనని, ఏ సమయంలోనైనా ఆయన ఎన్డీయేలోకి వచ్చేస్తారని అథవాలే సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమి పేరును 'ఇండియా'గా ఖరారు చేయడంపై నీతీశ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో అథవాలే వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. బెంగళూరులో విపక్షాలు నిర్వహించిన రెండో సమావేశంలో కూటమి పేరును కాంగ్రెస్ సభ్యులు 'ఐఎన్డీఐఎ'గా ప్రతిపాదించారు. కానీ, అందులో 'ఐ' అక్షరాలు ఉండటంతో నీతీశ్ ఆ పేరును వ్యతిరేకించారు. అయితే, మెజార్టీ పార్టీలు ఆమోదించడంతో అదే పేరును ఖరారు చేశారు. ఈ పేరును రాహుల్గాంధీ, మమతాబెనర్జీ సూచించినట్లు తెలుస్తోంది. మరోవైపు కూటమిలో కాంగ్రెస్, తృణమూల్ పార్టీల జోక్యం ఎక్కువగా ఉందని నీతీశ్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అథవాలే వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. మరోవైపు త్వరలో ముంబయిలో నిర్వహించబోయే సమావేశానికి కూడా హాజరు కావొద్దని నీతీశ్ను తాను కోరినట్లు అథవాలే పేర్కొన్నారు. నితీశ్కుమార్ ఎన్డీయే కుటుంబంలో సభ్యుడని, ఆయన ఎప్పుడు సొంతగూటికి తిరిగి రావాలనుకుంటే ద్వారాలు తెరిచే ఉంటాయని అథవాలే పేర్కొన్నారు. ఎన్డీయే కూటమిలో ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. దీనిపై అటు జేడీయూగానీ, నీతీశ్గానీ ఇప్పటి వరకు స్పందించలేదు. మరోవైపు నీతీశ్కుమార్ హయాంలో బిహార్లో జరిగిన అభివృద్ధిని రామ్దాస్ అథవాలే కొనియాడారు. ముఖ్యంగా ఎన్డీయే కూటమిలో భాగస్వామిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. మెరుగైన రహదారులు, మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్రం ముందు వరుసలో నిలిచిందన్నారు. బిహార్కు కేంద్రం నుంచి న్యాయమైన వాటా అందడం లేదంటూ జేడీయూ మంత్రి విజయ్కుమార్ చేసిన ఆరోపణలను అథవాలే తిప్పికొట్టారు. కేవలం రాజకీయ ఉద్దేశంతో అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

22 సంఘాల మద్దతు ఉంది..

ఆస్పత్రిలో భారీ అగ్నిప్రమాదం..

అహ్మదాబాద్ : గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరం షాహిబాగ్ ప్రాంతంలోని రాజస్థాన్ ఆస్పత్రిలో ఆదివారం తెల్లవారు జామున 4.30 గంటల ప్రాంతంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. పది అంతస్తులున్న ఈ ఆస్పత్రి బేస్‌మెంట్‌లో మంటలు ఎగసి పడి దట్టంగా పొగ కమ్ముకు రావడంతో 125 మంది రోగులను తక్షణం అక్కడి నుంచి తరలించారు. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ప్రాణనష్టం జరగలేదు. ఆస్పత్రి బేస్‌మెంట్‌లో పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో అక్కడ నిల్వ ఉంచిన అనేక వస్తువుల నుంచి పొగలు, మంటలు వచ్చినట్టు పోలీస్లు చెప్పారు. రెండో బేస్‌మెంట్ నుంచి మొదట మంటలు రావడంతో తెల్లవారు జామున 4.30 గంటల ప్రాంతంలో ఆస్పత్రి నుంచి తమకు సమాచారం అందిందని, వెంటనే దాదాపు 24 అగ్నిమాపక శకటాలు అక్కడకు వెళ్లి మంటలను ఆర్పడానికి ఎనిమిది గంటలు పట్టిందని డిప్యూటీ చీఫ్ ఫైర్ ఆఫీసర్ జయేష్ ఖాడియా తెలియజేశారు. పొగ కమ్ముకోవడంతో అగ్నిమాపక సిబ్బంది గదుల్లోకి వెళ్లడం కష్టమైందని షాహిబాగ్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఎండి చంపావత్ చెప్పారు. ఈ 125 మంది రోగులను ముందు జాగ్రత్త చర్యగా వివిధ ఆస్పత్రులకు తరలించారని తెలిపారు.

మోదీ.. పేదలకు 'మెస్సయ్య'లా మారారు

- హోంమంత్రి అమిత్ షా

ఇండోర్, జూలై 30 : కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదివారం మధ్యప్రదేశ్లో పర్యటించారు. ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ పార్టీ శ్రేణుల్ని ఎన్నికలకు సమాయత్తం చేసేలా బూత్ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గత కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. యూపీఏ ప్రభుత్వం హయాంలో పాకిస్థాన్ నుంచి ముష్కరులు మన దేశంలోకి ప్రవేశించి పేలుళ్లు జరిపేవారని.. ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక దేశం సురక్షితంగా ఉందని వ్యాఖ్యానించారు. గత 70 ఏళ్లలో పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు. కానీ, ఎన్డీయే సర్కార్ వచ్చాక పేదలకు సంక్షేమ కార్యక్రమాలతో ప్రధాని మోదీ పేదలకు 'మెస్సయ్య'గా మారారన్నారు. గతంలో శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రారంభించిన 51కి పైగా పథకాలను కాంగ్రెస్ సారథ్యంలోని కమల్నాథ్ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. 2014, 2019 ఎన్నికల్లో భాజపాపై ఓట్ల వర్షం కురిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

పరశురాముడిని దర్శించుకున్న అమిత్ షా

అంతకముందు, ఇండోర్ విమానాశ్రయానికి చేరుకున్న అమిత్ షాకు సీఎం శివరాజ్ సింగ్తో పాటు ఇతర భాజపా నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం పరశురాముని జన్మస్థలంగా పేర్కొనే జనపవ్ కుటిని సందర్శించారు. అక్కడ ప్రత్యేక పూజలు అనంతరం బూత్కార్యకర్తలతో నిర్వహించిన 'విజయ్ సంకల్ప్ సమ్మేళన్' పాల్గొన్నారు. జన్పవ్ కుటి ఇండోర్ నగరానికి 50కి.మీల దూరంలో ఉంటుంది. అమిత్ షా వెంట సీఎం శివరాజ్సింగ్ చౌహాన్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఉషా ఠాకూర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు వి.డి. శర్మ తదితరులు ఉన్నారు.

ఛాంపియన్ జట్లకు మనకు అదే తేడా..

టీమిండియాపై మాజీ క్రికెటర్ విమర్శలు

వెస్టిండీస్‌పై రెండో వన్డేలో భారత జట్టు ఓటమిని అభిమానులే కాదు మాజీ క్రికెటర్లు తేలికగా తీసుకోవడం లేదు. వరల్ క్లాస్ జట్టు అయి ఉండి అధ్వాన్నంగా ఆడడంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా మాజీ క్రికెటర్ వెంకటేశ్ ప్రసాద్ టీమిండియాను కడిగి పారేశాడు. టెస్టు క్రికెట్ తప్పిస్తే.. గత కొన్నాళ్లుగా వన్డేలు, టీ20ల్లో భారత జట్టు దారుణంగా విఫలం అవుతోందని అన్నాడు. డబ్బులు, అధికారం అన్నీ ఉన్నా కూడా సాధారణ విజయాలకే పొంగిపోతున్నామని, చాంపియన్ జట్టు కావడానికి మనం చాలా దూరంలో ఉన్నాం అని విమర్శలు గుప్పించాడు.

'బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాపై వన్డే సిరీస్ ఓడిపోయాం. గత రెండు టీ20 వరల్ కప్స్‌లో టీమిండియా చెత్త ఆటతో మధ్యలోనే ఇంటిదారి పట్టింది. అంతేకాదు వరల్ టాప్ జట్లు ఇంగ్లండ్ అంత దూకుడుగా, ఆసీస్ అంత విధ్వంసకంగా భారత జట్టు ఆడడం లేదు' అని వెంకటేశ్ ప్రసాద్ గుర్తు చేశాడు. ఈకాలం భారత క్రికెటర్లకు డబ్బు, గర్వం వల్ల ఆటపై దృష్టి పెట్టడం లేదని 1983 వరల్ కప్ కెప్టెన్ కపిల్ దేవ్ కూడా విమర్శించాడు.

రోహిత్, కోహ్లీ గైర్హాజరీలో..

విండీస్తో టెస్టు సిరీస్ నెగ్గిన టీమిండియా వన్డే సిరీస్లో కూడా అవలీలగా సొంతం చేసుకుంటుంది అనుకున్నారంతా. కానీ, రెండో వన్డేలో ఆతిథ్య జట్టు దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. తొలి వన్డే ఓటమి నుంచి అనూహ్యంగా పుంజుకొని భారత్ను చిత్తు చేసింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గైర్హాజరీలోని ఇండియా 181 పరుగులకే ఆలౌటయ్యింది. ఇషాన్ కిషన్(57) ఒక్కడే వరుసగా రెండో హాఫ్ సెంచరీతో రాణించాడు. స్వల్ప లక్ష్యాన్ని విండీస్ 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

ఇంగ్లండ్ కౌంటీ జట్టుకు షాకిచ్చిన రహానే.. కారణం అదేనా..?

భారత వైస్ కెప్టెన్ అజింక్యా రహానే ఇంగ్లండ్ కౌంటీ జట్టు లీసెస్టర్షైర్ కు షాకిచ్చాడు. త్వరలో జరుగున్న వన్డే కప్ నుంచి తప్పుకుంటున్నట్టు అతను యాజమాన్యానికి చెప్పేశాడు. అతడి నిర్ణయాన్ని క్లబ్ కూడా స్వాగతించింది. 'రహానే పరిస్థితిని మేము అర్థం చేసుకోగలం. డబ్ల్యూటీసీ ఫైనల్, వెస్టిండీస్ టూర్ కారణంగా రహానే జట్టుతో కలవలేదు.అయితే.. 35 ఏళ్ల రహానే ఆగస్టు - సెప్టెంబర్ మధ్య విశ్రాంతి తీసుకోవాలని అనుకుంటున్నాడు. అందుకనే అతను వన్డే కప్లో ఆడడం లేదని సమాచారం ఇచ్చాడు. దాంతో, కౌంటీ చాంపియన్షిప్, టీ20 బ్లాస్ట్ మ్యాచ్లకు రహానే స్థానంలో పీటర్ హ్యాండ్స్కాంబ్ను తీసుకుంటున్నాం' అని లీసెస్టర్షైర్ ఓ ప్రకటనలో తెలిపింది. షెడ్యూల్ ప్రకారం అయితే.. జూన్లోనే రహానే లీసెస్టర్షైర్ జట్టుతో కలవాల్సింది.

ఐపీఎల్ 16వ సీజన్లో రహానే

ఈసారి చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఫైనల్ చేరడానికి రహానే అద్భుత బ్యాటింగ్ ఓ కారణం. మిడిలార్డర్లో దంచికొట్టి సెలెక్టర్ల దృష్టిలో పడిన అతను ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్ జట్టుకు ఎంపికయ్యాడు. దాదాపు రెండేళ్ల తర్వాత జట్టులోకి వచ్చిన ఈ మాజీ కెప్టెన్ రెండు ఇన్నింగ్స్లోనూ విలువైన రన్స్ కొట్టాడు. గాయం బాధిస్తున్నా కూడా తొలి ఇన్నింగ్స్లో హాఫ్ సెంచరీ రెండో ఇన్నింగ్స్లో 46 పరుగులతో జట్టును ఆదుకున్నాడు.

టెస్టుల్లో బ్రాడ్ అరుదైన ఫీట్..

భారత జట్టుపై తొలి హ్యాట్రిక్ వీరుడు అతనే

ఇంగ్లండ్ లెజెండరీ బౌలర్ స్టువార్ట్ బ్రాడ్ అంతర్జాతీయ క్రికెట్కు రిటైర్మెంట్ పలికి అభిమానులకు షాక్ ఇచ్చాడు. ప్రపంచంలోని గొప్ప బౌలర్లలో ఒకడైన అతను యాషెస్ ఐదో టెస్టుతో ఆటకు గుడ్ బై చెప్తున్నట్టు ఈరోజు ప్రకటించాడు. ఈ సందర్భంగా ఫ్యాన్స్ అతడి రికార్డులు గుర్తు చేసుకుంటున్నారు. టెస్టుల్లో తిరుగలేని బౌలర్ అయిన బ్రాడ్ 12 ఏళ్ల క్రితం భారత జట్టుపై అరుదైన ఫీట్ సాధించాడు.అవును.. టీమిండియాపై టెస్టు ఫార్మాట్లో హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్గా రికార్డు సృష్టించాడు. ఈ మధ్య ఎందరో గొప్ప బౌలర్లు వచ్చినా ఎవరూ కూడా సుదీర్ఘ క్రికెట్లో మన జట్టుపై హ్యాట్రిక్ తీయలేకపోయారు.

భారత జట్టు 2011లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లింది. నాటింగ్హమ్ స్టేడియంలో జరిగిన రెండో టెస్టులో బ్రాడ్ హ్యాట్రిక్తో హడలెత్తించాడు. భారత్ రెండో ఇన్నింగ్స్లో అతను వరుస బంతుల్లో ఎంఎస్ ధోనీ, హర్భజన్ సింగ్, ప్రవీణ్ కుమార్లను ఔట్ చేశాడు. అప్పటివరకూ రాహుల్ ద్రవిడ్(117) సెంచరీతో భారత జట్టు పటిష్ట స్థితిలో ఉంది. అయితే.. బ్రాడ్ మ్యాజిక్తో 288 పరుగులకే ఆలౌటయ్యింది. రెండో ఇన్నింగ్స్లోనూ బ్రాడ్ రెండు వికెట్లతో చెలరేగాడు. దాంతో, ఈ మ్యాచ్లో ఇంగ్లండ్ 319 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. సంచలన బౌలింగ్తో ఆకట్టుకున్న బ్రాడ్కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

ఆస్ట్రేలియా పాలిట విలన్

ఇదొక్కటే కాదు పలుమార్లు ఈ కుడిచేతివాటం పేసర్ అద్భుత స్పెల్స్ వేశాడు. 2015లో జరిగిన యాషెస్ సిరీస్లో 15 పరుగులకే 8 వికెట్లు కూల్చి ఆస్ట్రేలియా పాలిట విలన్గా మారాడు. అంతేకాదు ఆసీస్పై 150 వికెట్లు తీసిన తొలి ఇంగ్లండ్ బౌలర్గా అతను ఈ మధ్యే చరిత్ర సృష్టించాడు.

ఐపీఎల్ వల్లే ఆసియా గేమ్స్ జట్టులోకి..

ఆ ఇన్నింగ్స్ నా జీవితాన్ని మార్చేసింది : రింకూ సింగ్

ఐపీఎల్ పదహారో సీజన్లో సంచలన ఇన్నింగ్స్ ఆడిన కోల్కతా స్టార్ రింకూ సింగ్ను ఎవరూ మర్చిపోలేరు. గుజరాత్ టైటాన్స్పై ఆఖరి ఓవర్లో ఐదు సిక్స్లతో అతను ఒక్కసారిగా హీరో అయిన విషయం తెలిసిందే. దాంతో, ఆసియా గేమ్స్లో ఆడే భారత జట్టులో చోటు దక్కించుకున్నాడు. టీమిండియా జెర్సీ వేసుకొనే అవకాశం రావడంపై ఈ సిక్సర్ల కింగ్ తొలిసారి స్పందించాడు. ఐపీఎల్ వల్లే తాను భారత జట్టులోకి వచ్చానని ఓ వీడియోలో అన్నాడు. ఈ వీడియోను బీసీసీఐ ట్విట్టర్లో పెట్టింది.



సీన్ టు సీన్ రీమేక్ చేయలేదు

భోళాశంకర్‌పై తమన్నా ఇంట్రెస్టింగ్ కామెంట్స్

కొన్నాళ్లుగా నెట్టింట తమన్నా ఫీవర్ నడుస్తోంది. ఎందుకనేది నెటిజన్లు, మూవీ లవర్స్కు ఇప్పటికే అర్థమై ఉంటుంది. తమన్నా ప్రస్తుతం రెండు భారీ ప్రాజెక్టుల్లో నటిస్తోండగా.. వీటిలో ఒకటి టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి టైటిల్ రోల్లో నటిస్తున్న చిత్రం భోళా శంకర్. వేదాళమ్ రీమేక్గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మెహర్రమేశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. తమన్నా భాటియా ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. ఆగస్టు 11న విడుదల కానుంది. ఈ చిత్రంలో చిరంజీవి సోదరిగా నేషనల్ అవార్డ్ విన్నింగ్ బ్యూటీ కీర్తిసురేశ్ నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన భోళాశంకర్ గ్లింప్స్, పాటలు, టీజర్, ట్రైలర్ నెట్టింట మంచి వ్యూస్ రాబడుతున్నాయి. ఏకే ఎంటర్టైన్మెంట్స్, క్రియేటివ్ కమర్షియల్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నాడు. భోళా శంకర్ లో సుశాంత్, మురళీ శర్మ, రఘుబాబు, రావు రమేశ్, వెన్నెల కిశోర్, పీ రవి శంకర్, ప్రగతి, శ్రీముఖి, బిత్తిరి సత్తి, రష్మీ గౌతమ్, ఉత్తేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగస్టు 10న విడుదల కానుంది.

నితిన్- శ్రీలీల మెలోడీ సాంగ్ లుక్ అదిరింది..

ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ డేంజర్ పిల్లా అప్‌డేట్



మాచర్ల నియోజకవర్గం సినిమా తర్వాత వక్కంతం వంశీ దర్శకత్వంలో నితిన్ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. యాక్షన్ ఎంటర్టైనర్గా వస్తున్న ఈ చిత్రానికి ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ టైటిల్ ఫిక్స్ చేశారు. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. కాగా ఈ సినిమా నుంచి డేంజర్ పిల్లా లిరికల్ ప్రోమోను నేడు ఉదయం 11 గంటలకు లాంఛ్ చేస్తున్నట్టు తెలియజేశారు మేకర్స్. సాంగ్ లుక్ చేస్తూ.. హార్ట్ టచింగ్ మెలోడీగా పాట ఉండబోతున్నదని తెలియజేశారు. ఈ చిత్రానికి హరీష్ జైరాజ్ సంగీతం అందిస్తున్నాడు.

మేడ్ ఇన్ హెవెన్‌లో వధువులుగా మృణాల్, రాధిక

ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ నుంచి వచ్చిన మేడ్ ఇన్ హెవెన్ వెబ్ సిరీస్ ఎంతటి విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 2019లో వచ్చిన ఈ సిరీస్ ఫ్యామిలీ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. పెళ్లిళ్ల స్వర్గంలోనే అవుతాయన్న నానుడినే ఆధారంగా చేసుకొని ప్రముఖ బాలీవుడ్ రైటర్, నిర్మాత జోయా అక్తర్ ఈ సిరీస్ను నిర్మించగా.. వెడ్డింగ్ ప్లానర్సా మారిన ఇద్దరు బెస్ట్ ఫ్రెండ్స్, వాళ్ల జీవితాల చుట్టూ తిరిగే కథనే ఈ మేడ్ ఇన్ హెవెన్. దీనికి కొనసాగింపుగా సీజన్ 2 వస్తున్న విషయం తెలిసిందే.. ఆగస్ట్ 10 నుంచి అమెజాన్ ప్రైమ్లో సీజన్ 2 స్ట్రీమింగ్ అవ్వనుంది. అయితే సీజన్ 2 వెబ్ సిరీస్ సంబంధించి మేకర్స్ సాలిడ్ అప్డేట్ను అందించారు.

టాక్ ఆఫ్ ది టౌన్‌గా ఫహద్ ఫాసిల్..

రత్నవేలు పాత్రకు మూవీ లవర్స్ ఫిదా

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాలెంటెడ్ యాక్టర్లలో టాప్ ప్లేస్లో ఉంటాడు మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్. ఈ స్టార్ యాక్టర్ వడివేలు, ఉదయనిధి స్టాలిన్ ప్రధాన పాత్రల్లో నటించిన నాయకుడు కీలక పాత్రలో నటించిన విషయం తెలిసిందే. ఇందులో రత్నవేలుగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించాడు. జులై 14న నాయకుడు (మామన్నన్ తెలుగు వెర్షన్) చిత్రాన్ని విడుదల చేశారు. ఫహద్ ఫాసిల్ తన పాత్రలో జీవించాడని, ఈ మాస్టర్ పీస్ యాక్టింగును అస్సలు మిస్సవద్దని సినిమా చూసిన నెటిజన్లు చెబుతున్నారు. రత్నవేలు క్యారెక్టరుకు సంబంధించిన స్టిల్సును షేర్ చేస్తూ.. సినిమాపై హైప్‌ను మరింత పెంచేస్తున్నారు మూవీ లవర్స్. నాయకుడు సినిమాకు ఫహద్ ఫాసిల్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాడని, తన యాక్టింగ్‌తో చంపేశాడని అంటున్నారు సినీ జనాలు. ఫహద్ ఫాసిల్‌ను తమిళ దర్శకుడు మారి సెల్వరాజ్ ప్రజెంట్ చేసిన తీరుకు హ్యాట్సాఫ్ చెబుతున్నారు. పుష్ప సినిమాతో నెట్టింట హాట్ టాపిక్‌గా నిలిచిన ఫహద్ ఫాసిల్ మరోసారి నాయకుడు చిత్రాన్ని వన్ మ్యాన్ షోలా నడిపిస్తూ.. ట్రెండింగ్‌లో నిలుస్తున్నాడు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.